Crime News ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం, ఆగష్టు 18, 2025

## కూకట్‌పల్లిలో దారుణ హత్య

కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఈ దారుణం జరిగింది. పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో పన్నెండేళ్ల సహస్రాణి ను పొట్టనబెట్టుకున్నారు. హత్య గురించి తెలుసుకున్న స్థానికులు ఘటనా స్థలానికి భారీగా చేరుకున్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీ-న చేరుకున్నారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం.. సహస్ర తల్లిదండ్రులు రేణుక, కృష్ణ ప్రైవేట్ ఉద్యోగులు. కొన్నాళ్లుగా కూకట్‌పల్లిలో నివసిస్తున్నారు. బాలిక తల్లిదండ్రులు ఉద్యోగ నిమిత్తం ఆఫీస్‌కు వెళ్లిన సమయంలో ఈ హత్య జరిగిందని తెలిపారు. చిన్నారి మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విగతజీవిగా ఉన్న తమ చిన్నారిని చూసి గుండెలవిసేలా రోధిస్తున్నారు. ఇంట్లో ఒకవేళ తమ కొడుకు కూడా ఉండి ఉంటే అతన్ని కూడా చంపేసేవారేమోనని చిన్నారి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. కుటు-ంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, బాలిక హత్యకు సంబంధించి చిన్నారి తల్లిదండ్రులు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. బాలికపై ఒక యువకుడు లైంగిక దాడికి యత్నించినట్టు- అనుమానిస్తున్నారు. ఎదురు తిరిగిన బాలికను పొడిచి చంపినట్లు- సమాచారం. సీసీ ఫుటేజ్‌లో ఓ యువకుడు ఇంటి నుంచి బయటకి వస్తున్న దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## కొత్త బార్ లైసెన్స్ విధానాలు ఖరారు

గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాలని.. ఈసారి ఈ నిబంధన సడలించామని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షల లైసెన్స్ ఫీజు ఉంటుందని కమిషనర్ నిశాంత్ కుమార్ వెల్లడిరచారు. 50 వేల నుంచి 5 లక్షల జనాభా ఉంటే రూ.55 లక్షలు లైసెన్స్ ఫీజు ఉంటుదని చెప్పారు. అలాగే 5 లక్షలపైన జనాభా ఉంటే లైసెన్స్ ఫీజ్ రూ. 75 లక్షలు ఉంటుందని ప్రకటించారు. ప్రతి ఏడాది పదిశాతం ఈ ఫీజులు పెంచుతామని వెల్లడిరచారు. గతంలో ఒకేసారి ఆగస్టు నెలలోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదని గుర్తుచేశారు. ఈసారి ఆరుసార్లుగా చెల్లింపులు జరపవచ్చని సూచించారు. గతంలో బార్లు ఉదయం 11గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవని... ఈసారి ఉదయం 10 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లకు అనుమతి ఉంటుదని స్పష్టం చేశారు. అన్ని కేటగిరీల్లో దరఖాస్తు ఫీజు రూ.5 లక్షలుగా నిర్ణయించామని నిశాంత్ కుమార్ చెప్పుకొచ్చారు.

### వైకాపా పాలనలో
## నీటిపారుదల నిర్వీర్యం

మాట్లాడుతూ.. రాజకీయ ముసుగులో వైకాపా చేస్తున్న విష ప్రచారంలో వీసమెత్తయినా వాస్తవం లేదు. కూటమి ప్రభుత్వానికి జనాల్లో పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేకపోతున్నారు. కాఫర్ డ్యామ్ పైనున్న రోడ్డుకి మట్టి జారితే, కాఫర్ డ్యామ్ పడిపోయినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. అమరావతి మళ్లింపు నీటితో పొన్నూరు మునిగింది అన్నది పూర్తిగా సత్యదూరం. 2019-24 మధ్య కరకట్ట విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ రెగ్యులేటర్ పునర్నిర్మాణం చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ పనిని గత ప్రభుత్వం పూర్తి చేయలేదు. వైకాపా చేసిన పాపాలను వరుసగా మేం ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. అమరావతిపై అక్కసుతోనే కరకట్ట విస్తరణ ప్రాజెక్టు ఆపేశారు. కొండవీటి వాగు వరదను ప్రస్తుతం ఐదారు పంపుల ద్వారా రోజుకు 2000 క్యూసెక్కుల సామర్థ్యంతో ప్రకాశం బ్యారేజీకి ఎత్తిపోస్తున్నాం. తుంగభద్ర ప్రాజెక్టు 3 గేట్ల మార్పిడి పనులకు రూ.52 కోట్లు-పరిపాలన అనుమతి ఇచ్చి -టె-ండర్ల ద్వారా ఏజెన్సీకి పనులు అప్పగించాము. భద్రతా చర్యల్లో భాగంగా 80 టీ-ఎంసీల వరకు మాత్రమే నీటిని నిల్వ చేయాలని తుంగభద్ర బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆయకట్టు-భూములకు నీటి సరఫరా విషయంలో ఖరీఫ్‌కు ఎలాంటి అంతరాయం ఉండదు. తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రమాదం వంటి వార్తలు పూర్తిగా నిరాధారం. ప్రకాశం బ్యారేజీ 67వ గేటు- విరిగింది అనేది వాస్తవం కాదు. గేటుకి సంబంధించిన రోలర్‌లో చిన్న సాంకేతిక సమస్య వల్ల గేటు ఆపరేషన్ నిలిపివేశామని నిమ్మల వివరించారు.

### సెప్టెంబర్ 24 నుంచి
## శ్రీవారి బ్రహ్మోత్సవాలు

హర్షవర్ధన్ రాజులతో పాటు టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణలతో కలిసి సోమవారం సాయంత్రం అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలిరోజు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## విషం చిమ్ముతున్న వైకాపా నేతలు

ఈ విషయంలో మంత్రులు, పార్టీ నేతలు చొరవ చూపాలి. ఖండిరచకపోతే తప్పుడు ప్రచారాలనే నిజం అనే స్థాయికి తీసుకెళ్తారు. మంచి గురించే కాదు.. చెడు చేసేవారి గురించీ ప్రజలను చైతన్య పరచాలని సిఎం సూచించారు. రాజకీయ ముసుగులో ఉండే రౌడీలను కట్టడి చేసే విషయంలో కఠినంగా ఉంటామని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. నాయకుడు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలి. అసత్య ప్రచారాలను దృష్టిలో పెట్టు-కుని మరింత క్రమశిక్షణతో ఉండాలి. మీ మాట, చర్య ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉండకూడదు. ఏ ఒక్కరూ వివాదాలకు ఆస్కారం ఇవ్వకూడదు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల కోసం నామినే-టెడ్ పదవులను భర్తీ చేస్తున్నాం అని అన్నారు. ఇతర పదవుల భర్తీ కూడా త్వరలోనే చేపడతాం. పార్టీ కమిటీలను సాధ్యమైనంత వరకు ఈ నెలాఖరుకు పూర్తిచేయాలి. పులివెందుల, ఒంటిమిట్టలో విజయానికి కృషి చేసిన నేతలకు అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చినా కూటమి అభ్యర్థులు గెలవాలని చంద్రబాబు అన్నారు.

## కేతిరెడ్డిని అడ్డుకున్న పోలీసులు

**అనంతపురం**, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి.. తాడిపత్రి ఎంట్రీకి బ్రేక్ వేశారు పోలీసులు.. హైకోర్టు ఆదేశాలతో ఉదయం తాడిపత్రికి వెళ్తున్న పెద్దారెడ్డిని నారాయణరెడ్డి పల్లె వద్ద అడ్డుకున్నారు. దీంతో, రోడ్డుపై బైఠాయించారు పెద్దారెడ్డి.. దాదాపు 4 గంటలుగా నారాయణరెడ్డి పల్లె వద్ద రోడ్డుపై బైఠాయించారు. అయితే, తాడిపత్రి వైపు వెళ్లకుండా బారికేట్స్ ఏర్పాటు- చేసిన పోలీసులు..

భారీగా మోహరించారు.. కానీ, పెద్దారెడ్డి వచ్చే సమయంలోనే తాడిపత్రిలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పెట్టుకున్న మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి.. దీంతో, ఉద్రిక్త వాతావారణం ఏర్పడిరది.. అయితే, తనను తాడిపత్రి వెళ్లేందుకు పోలీసులు అనుమతి ఇచ్చేంత వరకు రోడ్డుపైనే బైఠాయిస్తాను కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు . హైకోర్టు తీర్పు వల్లే 14 నెలల తర్వాత తాడిపత్రికి వెళ్తున్నాను.. కానీ, హైకోర్టు ఆదేశాలను కూడా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.. తాడిపత్రి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటాను. వైసీపీ శ్రేణులు సమన్వయం పాటించాలి.. నన్ను కలిసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు రావద్దు అని విజ్ఞప్తి చేశారు.. అసలు నేను తాడిపత్రి వెళ్తేనే లా అండ్ ఆర్డర్ ఇష్యూ వస్తుందా? అవతలి వ్యక్తులు ఉంటే రాదా? అని ప్రశ్నించారు.. అసలు జేసీ చెప్పినట్టే పోలీసులు వింటున్నారంటూ దుయ్యబట్టారు.. నన్ను పోలీసులు అడ్డుకున్నారు.. శాంతి భద్రతల సమస్య ఏదైనా ఉంటే పోలీసులు చూసుకోవాలి.. కానీ, నన్ను అడ్డుకోవడం దేనికి అని ప్రశ్నించారు..

## ఢిల్లీలో బిజీ బిజీగా మంత్రి లోకేష్



ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్.. ఆర్థిక ఇబ్బందుల నుంచి రాష్ట్రం గట్టెక్కేందుకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో కేంద్ర ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో నారా లోకేష్ భేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై చర్చించారు. విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు మచిలీపట్నం నడుమ ఆరులైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ భేటీకి సబంధించిన వివరాలను మీడియాకు మంత్రి నారా లోకేష్ వెల్లడిరచారు. ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు - మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతోపాటు-రాజధాని ప్రాంత అభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్ - అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్ 65 కీలక పాత్ర పోషిస్తుందని ఉద్ఘాటించారు. ఇప్పటికే మంజూరైన హైదరాబాద్ - గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డీపీఆర్‌లో చేర్చాలని సూచించారు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ఎన్‌హెచ్ - 16 వెంట విశాఖపట్నంలో 20 కిలోమీటర్లు, విజయవాడలో 14.7 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ప్లస్ మెట్రో కారిడార్లను నాగపూర్ మోడల్‌లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని వివరించారు. ఇందుకు సంబంధించి ఎన్ హెచ్ఎఐ, ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో డీపీఆర్ రూపకల్పన, వ్యయాన్ని భరించే అంశంపై చర్చ జరిగిందని చెప్పుకొచ్చారు. ఏపీలో రీజనల్ కనెక్టివిటీ-, డెవలప్‌మెంట్ కారిడార్ల అభివృద్ధిలో భాగంగా కర్నూలు - ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ-గుంటూరు నడుమ ఎన్‌హెచ్ 544డీ, కాకినాడ పోర్టు - ఎన్‌హెచ్ 216 నడుమ దక్షిణ రహదారి, కాణిపాక వినాయక దేవాలయం లింకు రోడ్డు నిర్మాణ పనుల చేపట్టాల్సిందిగా కోరారు. బెంగుళూరు - చెన్నయ్ రహదారికి డైరక్ట్ కనెక్టివిటీ-కోసం కుప్పం-హోసూరు - బెంగుళూరు నడుమ 56 కిలోమీటర్ల మేర రూ.3వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయాలని లోకేష్ కేంద్రమంత్రికి విన్నవించారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్

అథారిటీ- (కాడా) ప్రాంతంలో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు భద్రతా ప్రమాణాల మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, లాజిస్టిక్స్, పాసింజర్ కారిడార్ల ఇంటిగ్రేషన్ ఆవశ్యకతను వివరించారు. కేందప్రభుత్వ సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతమైన భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడిరచారు. స్థిరమైన మోడరన్ కనెక్టివిటీ- కోసం గ్రీన్ కారిడార్లు, అధునాతన టోలింగ్, రియల్ -టైమ్ ట్రాఫిక్ సమాచార వ్యవస్థల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

చొప్పున వర్షపాతం నమోదైంది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వానలతో జనం ఇబ్బందులు పడుతున్నారు. రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. పంట పొలాలు నీటమునిగి నష్టపోయామని రైతులు వాపోతున్నారు. విజయనగరం జిల్లాలో ఎడతెరిపిలేకుండా వర్షం కురవడంతో అధిక వర్షపాతం నమోదైంది. వంగర, మెరకముడిదాం, దత్తిరాజేరు, గజపతినగరం, గుర్ల మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా.. బాడంగి, వేపాడ, లక్కవరపు కోట, కొత్తవలస, పూసపాటిరేగ, డెంకాడ, భోగాపురం మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. భోగాపురం విమానాశ్రయ నిర్మిత ప్రాంతంలోని లోతట్టు- ప్రాంతాల నుంచి వర్షపునీరు రావడంతో తూడెం, చినకౌలువాడ, పెదకౌలువాడ, బైరెడ్డిపాలెం వాసులు ఇబ్బందులు పడుతున్నారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు జలాశయాలు, చెరువులు జలకళను సంతరించుకున్నాయి. విశాఖ ఫిషింగ్ హార్బర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఓడరేవు ప్రాంతమంతా వర్షం నీరు నిండి.. చేపల వ్యాపారులు, మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. విశాఖ జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి, అనంతవరం, తదితర ప్రాంతాల్లో వర్షాలకు వరినాట్లు- నీట మునిగాయి. రెండు వారాల క్రితమే నాట్లు- వేశామని రైతులు చెబుతున్నారు. పొలాల పైనుంచి వర్షం నీరు ప్రవహిస్తోంది. మరికొందరు నాట్లు- వేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోనూ వర్షం విస్తారంగా కురుస్తోంది. తొండంగి మండలంలో అత్యధికంగా 55.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో గొల్లప్రోలు మండలంలోని సుద్దగడ్డ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో కాలనీవాసులు రాకపోకలు సాగించేందుకు తాత్కాలిక మార్గాన్ని ఏర్పాటు-చేసుకోగా.. అది నీట మునగడంతో కొత్త వంతెనపై ప్రజలు ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. గొల్లప్రోలు మండలంలో దాదాపు 1000 ఎకరాలు ముంపునకు గురైంది. గడచిన 24 గంటల్లో విశాఖలోని కాపులుప్పాడలో 15.3 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది..

విశాఖ, అనకాపల్లి, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది వాతావరణశాఖ.. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, కృష్ణ, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలకు ఆరంజ్ ఎలెర్ట్ జారీ అయ్యింది.. నేడు పలు ప్రాంతా ల్లో అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండగా.. తీరం వెంబడి ఈదురు గాలుల ప్రభావం కొనసాగుతోం.. కోస్తా తీరం వెంబడి పోర్టులకు మూడవ నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు.. వాయుగుండం ఎఫెక్ట్‌తో అప్రమత్తమైన తూర్పు కోస్తా రైల్వే శాఖ.. కేకే లైన్‌లో పలు రైళ్లు దారి మళ్లించింది.. మరికొన్ని రైళ్లు రద్దు చేసినట్టు ప్రకటించారు.. మరోవైపు, అరకు పర్యాటక రైలు ఇవాళ, రేపు రద్దు చేసినట్టు- అధికారులు ప్రకటించారు.. ఇక, దారి మళ్లిన రైళ్లను పరిశీలిస్తే.. 18515 విశాఖ - కిరం డోల్ నైట్ ఎక్స్‌ప్రెస్‌ను దారిమళ్లించారు.. ఇప్పటికే అరకు చేరుకున్న 58501 విశాఖ - కిరండోల్ రైలును వెనక్కి రప్పిస్తున్నారు అధికారులు.

## కోటిమందికి ఏఐ ఆధారిత పౌరసేవలు

ప్రమాణాలతో ఏఐ సిటీ-, ఏఐ యూనివర్సిటీ-, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు-లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ప్లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు- ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ- సెక్రెటరీ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

### కేంద్రం నిధులు సకాలంలో అందేలా చర్యలు - అధికారులతో సమీక్షలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైదరాబాద్: గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనే దిశగా చర్యలు చేపడతామని, విద్యా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన సచివాలయంలో శాఖపరమైన సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తరపున సామాజిక సంక్షేమ శాఖకు అందాల్సిన నిధుల విషయమై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మరియు సామాజిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలతో కలిసి నిధులపై విస్తృత చర్చ జరిపి, అన్ని అంశాలను సమగ్రంగా సమీకరించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించ డానికి నివేదిక సిద్ధం చేసినట్టు- మంత్రి గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో దీనిపై సమీక్ష చేయకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేయడంతో, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు రాక పేద ప్రజలకు అందాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలు నష్టపోయాయని తెలిపారు. అలాగే, మంత్రిగా బాధ్యత చేపట్టిన తర్వాత ఒక దాని

తర్వాత ఒకటి సమీక్షిస్తూ, సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుబాటులోకి తేవాలి అనే అంశంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటున్నానని తెలిపారు. అలాగే, గురుకులాల్లో డైటింగ్ విషయంలో నాణ్యత ఉండాలని, దానికి కావాల్సిన నిధులు ప్రభుత్వం అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలోనే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి నివేదికను ప్రత్యక్షంగా సమర్పించి, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన పొందేలా కృషి చేస్తామని మంత్రి అన్నారు.

## మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు

రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్ధార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడిరచారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండిరగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలపై జీఎస్టీని ఎత్తేయండి

చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. సాధారణంగా ఖాదీ రంగం, చేనేత రంగం రెండూ సహజ సిద్ధమైన గ్రామీణ పరిశ్రమలుగా ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఖాదీ ఉత్పత్తులపై జీఎస్టీ మినహాయింపు ఉండగా, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ కొనసాగించడం అన్యాయం. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలు, కార్మికులు ఈ పన్నును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడటం తోపాటు- నిరంతరం ఉపాధి కల్పించేందుకు భారతీయ చేనేత కళా వారసత్వం భావితరాలకు అందించడానికి చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైందని పేర్కొన్నారు. అందం, నాణ్యత, సృజనాత్మకతకు అద్దం పట్టే పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, నారాయణపేట చీరలు, సిద్దిపేట గొల్లభామ చీరలు, వరంగల్ దర్రీస్, కరీంనగర్ డబుల్ క్లాత్ చెద్దర్లు, ఇతర చేనేత వస్త్రాలు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాయి. వీటిలో ఆరు రకాల ఉత్పత్తులు జియోగ్రాఫికల్ ఇండికేషన్ కింద నమోదయ్యాయి. ముడి సరకుల ధరలు పెరగడం, పవర్‌లూమ్, మిల్ రంగాలు తక్కువ ఉత్పత్తి వ్యయంతో వస్త్రాలు తయారు చేయడంతో మార్కెట్లో చేనేత వస్త్రాలు తయారు చేసే నేత కార్మికులకు గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. దీనికి తోడు 5 శాతం జీఎస్టీ విధించడం వల్ల చేనేత ఉత్పత్తుల ధరలు పెరిగి వినియోగం తగ్గిపోతుంది. కార్మికుల జీవనాధారం సంక్షోభంలో పడుతోంది.

## ఇదో చెత్త సర్కార్

రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు-దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లలో బిజీగా ఉన్నారు..!' అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## మహిళాభ్యున్నతికి స్త్రీశక్తి ఊతం

చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పథకం విజయాన్ని చూసి వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నేతలు కడుపు మంటతో ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నాం. రాష్ట్రంలోని మహిళలందరినీ సమాన దృష్టితో చూస్తూ కూటమి ప్రభుత్వం ఫ్రీ బస్ సదుపాయం కల్పిస్తోంది. వ్యాపారం చేసుకునేవారు, చిరుద్యోగులకు నెలకు 2 నుంచి మూడు వేలు మిగులుతుంది. మహిళలతో పాటు ట్రాన్స్ జెండర్‌లకు కూడా అవకాశం కల్పించాం. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా.. ఎన్ని సార్లయినా ఫ్రీ బస్ సౌకర్యం అందిస్తోంది కూటమి ప్రభుత్వం. ఈ విజయం చూసి ఓర్వలేక వైసీపీ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇష్టమొచ్చిన ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. భరతమాత అంటే కూడా గౌరవం లేని వ్యక్తి జగన్. సీఎంగా పనిచేసి కూడా కనీసం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగరవేయలేదు. తల్లినీ, చెల్లినీ కోర్టు మెట్లెక్కించాడు. ఇలాంటి వ్యక్తి మీడియా ముందుకు వచ్చి దారుణంగా లింకులు లేకుండా మాట్లాడుతున్నారు. మీ ప్రభుత్వంలో పింఛన్ 250 రూపాయలు పెంచడానికి సంవత్సరం పట్టింది. వెయ్యి రూపాయలు పెంచడానికి 5 ఏళ్ళు పట్టింది. ఇంట గెలవలేదు.. రచ్చ గెలవలేదు. మీకు ప్రతిపక్షహదా ఇవ్వలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని వైసీపీపై ధ్వజమెత్తారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం వంటి పథకాలతో మహిళలు ఆనందంగా ఉన్నారు. ఇది చూసి జగన్‌కు అసహనం కలుగుతోంది. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ మహిళలకు ప్రయోజనం కలుగుతుందన్న విషయాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు అర్థం చేసుకోవాలి. ప్రజలపై అక్కసుతో మాట్లాడితే, ఇప్పటికి ఉన్న 11 స్థానాలే కాదు, అవి కూడా పోతాయి అంటూ హెచ్చరించారు. అలాగే మాజీ మంత్రి రోజా వ్యాఖ్యలపై కూడా మంత్రి సంధ్యారాణి స్పందించారు. మహిళల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న చంద్రబాబుపై విమర్శలు చేయడం తగదన్నారు. జబర్దస్త్ వ్యవహార శైలిని ఇప్పటి-కైనా మార్చుకోవాలని సూచించారు. ఇదిలా ఉంటే, తిరుమల కొండపై ఫ్రీ బస్ సౌకర్యం కల్పించకపోవడానికి గల కారణాన్ని మంత్రి సంధ్యారాణి వివరించారు.

## మాజీమంత్రి కాకాణికి షరతలుతో బెయిల్


ఛార్జిషీట్ దాఖలు చేసే వరకు నెల్లూరు జిల్లాలో అడుగు పెట్టరాదని షరతు విధించింది. మరోవైపు.. క్వార్ట్జ్ అక్రమ రవాణా కేసులో ముద్దాయిగా రిమాండ్‌లో ఉన్నా వైసీపీ నేత బిరదవోలు శ్రీకాంత్ రెడ్డికి అస్వస్థతకు గురయ్యారు. గుండెనొప్పితో నెల్లూరు జీజీహెచ్‌లో చేరారు శ్రీకాంత్ రెడ్డి. రుస్తుం మైనింగ్ కేసులో ఏ-12గా రిమాండ్ ఖైదీగా ఉన్నారు శ్రీకాంత్ రెడ్డి. ఆయనకు గుండె నొప్పి రావటంతో జైలు అధికారులు, వైద్యుని ఆదేశాలతో నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జీజీహెచ్‌లోని కార్డియాలజీ విభాగంలో వైద్య పరీక్షలు చేసి ప్రిజనర్స్ వార్డులో ఉంచి వైద్యం అందిస్తున్నారు. స్పెషల్ రూం కావాలని శ్రీకాంత్ రెడ్డి కోరగా జైలు అధికారులు నిరాకరించారు.

## లిక్కర్ కేసు పెద్ద ఫ్రాడ్ కేసు

చాలా ధైర్యంగా ఉన్నారని తెలిపారు. హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని పోలీసులు తాడిపత్రి వెళ్లకుండా అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు బానే ఉంటారనీ, భవిష్యత్తులో పోలీసు అధికారులు ఇబ్బందులు పడతారని వార్నింగ్ ఇచ్చారు.. మరోవైపు, రాజధాని అమరావతి ఇప్పుడు గోదావరిలా మారిందని.. మరో రెండేళ్లలో అమరావతిలో పులస చేపలు కూడా లభిస్తాయనీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మరోవైపు, మాజీ సీఎం జగన్ జాతీయ జెండా ఎగరవేయకపోవడంపై కేతిరెడ్డి స్పందిస్తూ.... జాతీయ జెండా ఎగరవేస్తేనో, చాక్లెట్లు- పంచితేనో దేశభక్తి ఉన్నట్లు కాదనీ, దేశం యొక్క సమగ్రతకు, ఐక్యతకు పోరాడితే దేశభక్తి అవుతుందని అన్నారు. చంద్రబాబు ఆడుతున్న నాటకంలో పోలీసులు పావులు అవుతున్నారు.. రాష్ట్రంలో ఏ రాజ్యాంగం అమలు అవుతుందో స్పష్టం కావడం లేదన్నారు.. ఇవాళ ఏ విత్తనమేస్తే రేపు వాటి రుచి మీరు కూడా చూడాల్సి ఉంటుందన్నారు.. ప్రజాస్వామ్యాన్ని కోర్టులను గౌరవించాలని సూచించారు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.. ఇక, అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపులు ఎక్కువగా జరుగుతున్నాయి.. లిక్కర్ స్కామ్ అనేది చంద్రబాబు కట్టు కథ అని కొట్టిపారేశారు.. వైసీపీ నేతలను మానసికంగా వేధించే ప్రయత్నాలు ఎక్కువగా జరుగుతున్నాయి.. పార్టీని బలహీనపరచడానికి అక్రమ అరెస్టులు జరుపుతున్నారు.. నియోజకవర్గంలో బలమైన వైసీపీ నాయకులను అక్రమ అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు.. జైల్లో మిథున్ రెడ్డికి సరైన సదుపాయాలు కల్పించడం లేదు.. కోర్టు ఉత్తర్వులున్నా పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రానివ్వకుండా నిలుపు చేస్తున్నారు.. చట్టం పట్ల లోకేష్ కు ఎటు-వంటి ఆలోచన ఉందో దీనిని బట్టి అర్థం అవుతుందన్నారు.. కడిగిన ముత్యం మాదిరిగా వైసీపీ నేతలంతా బయటకు వస్తారని అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.

## పి-4లో భాగస్వామ్యం అవుతున్న పలు సంస్థలు

విజయవాడ: సమాజాన్ని పేదరికం నుంచి దూరం చేయాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంలో మేము సైతం భాగమవుతామంటూ ప్రతిరోజూ ఎంతోమందితో పాటు-ఎన్నో సంస్థలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నాయి. తాజాగా సోమవారం వర్ధమాన్ వికాస్ సంస్థ, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (విజయవాడ సెంటర్) వరుసగా 500 బంగారు కుటుంబాలు, 74 బంగారు కుటుంబాలకు మార్గదర్శనం చేస్తామంటూ పీ4తో చేతులు కలిపాయి. ఈ మేరకు సంస్థల ప్రతినిధులు కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు ఆసక్తిని తెలియజేస్తూ ప్రమాణ పత్రాలు అందించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి శూన్య పేదరికం కీలకమని.. సమాజంలో పేదరికం ఆనవాళ్లు లేకుండా చేసేందుకు ఆవిష్కృతమైన పీ4లో భాగస్వాములైనందుకు వర్ధమాన్ వికాస్ సంస్థ, బిల్డర్స్ అసోసియేషన్‌లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు- తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 6,102 మంది మార్గదర్శులు 53,370 బంగారు కుటు-ంబాలను దత్తత తీసుకున్నట్లు- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వెల్లడిరచారు. ప్రియా జైన్, స్తుతి జైన్, యష్మీ జైన్ తదితరులతో పాటు- బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ సెంటర్ ఛైర్మన్ జె.వెంకటేశ్వరరావు, సభ్యులు ఎన్‌టీ- వెంకటేశ్వరరావు, బి.రాఘవరావు, వి.వెంకటేశ్వరరావు, ఎన్.నరేంద్ర తదితరులు భాగస్వాములయ్యారు.



# మూత్రపిండాలు అద్భుతంగా పనిచేయాలంటే...
# ఎంత నీరు తాగాలి

మన శరీరంలో మూత్రపిండాలు చాలా ముఖ్యమైన భాగం.. ఇవి నడుము క్రింద వెన్నెముకకు రెండు వైపులా ఉంటాయి.. వాటి ఆకారం కిడ్నీ బీన్స్ లాగా ఉంటుంది.. అవి శరీరానికి ఫిల్టర్‌గా పనిచేస్తాయి. మూత్రపిం డాలు రక్తాన్ని శు భ్రపరుస్తాయి.. విషపూరిత పదార్థాలు, అదనపు నీటిని మూత్రం రూపంలో శరీరం నుంచి తొలగిస్తాయి. ఇది మాత్రమే కాదు, ఇది శరీరంలోని ఖనిజాలు, ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను కాపాడుతుంది. అలాగే, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయప డుతుంది. ఎర్ర రక్త కణాలను తయారు చేయడంలో కూడా పాత్ర పోషిస్తుంది. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే, శరీరంలో విషపదార్థాలు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.. ఇది క్రమంగా తీవ్రమైన వ్యాధులకు దారితీస్తుంది.

అందువల్ల, మూత్రపిండాల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం..

శరీరంలోని ప్రతి ప్రక్రియకు నీరు అవసరం, కానీ మూత్రపిండాలకు ఇది చాలా ముఖ్యం.. మనం తగినంత నీరు త్రాగినప్పుడు, అది మూత్రపిండాల నుండి విష పదార్థాలను సులభంగా తొలగించడంలో సహాయపడు తుంది. నీరు మూత్రాన్ని పలుచన చేస్తుంది.. ఇది మూత్ర నాళాల ఇన్ఫెక్షన్, మూత్రపిండాల్లో రాళ్ళు వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. శరీరానికి తగినంత నీరు అందకపోతే, మూత్రం చిక్కగా మారుతుంది. మూత్రపిండా లపై ఎక్కువ ఒత్తిడి ఉంటుంది. డీహైడ్రేషన్ మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదాన్ని పెంచడానికి ఇదే కారణం.. అందుకే నీటిని మూత్రపిండాలకు ఉత్తమ సహజ ఔషధంగా పరిగణిస్తారు.

మూత్రపిండాల ఆరోగ్యానికి రోజుకు ఎంత నీరు త్రాగాలి?..

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని నెఫ్రాలజీ విభాగం హెచ్‌ఓడి డాక్టర్ హిమాన్షు వర్మ మాట్లాడు తూ.. సాధారణంగా ఆరోగ్యవంతుడైన వ్యక్తి రోజంతా 3 నుండి 4 లీటర్ల నీరు త్రాగడం అవసరమని భావిస్తారు. అయితే, ఈ పరిమాణం వయస్సు, బరువు, సీజన్, శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుంది. వేసవిలో లేదా అధిక చెమట ఉన్నప్పుడు శరీరానికి ఎక్కువ నీరు అవసరం. అదే సమయంలో, మూత్రపిండాల సమస్యలు, మధుమేహం లేదా అధిక రక్తపోటు వంటి వ్యాధులు ఉన్నవారు వైద్యుల సలహా మేరకు నీరు త్రాగాలి.ఎక్కువ నీరు త్రాగడం ఎంత హానికరమో.. తక్కువ నీరు త్రాగడం కూడా అంతే హానికరం.. అందుకే సమతుల్యతను కాపాడుకోవడం చాలా ముఖ్యం.

సులభమైన మార్గం ఏమిటంటే, రోజంతా తరచుగా నీరు త్రాగడం.. మీ మూత్రం రంగుపై శ్రద్ధ వహించడం. లేత పసుపు లేదా స్పష్టమైన మూత్రం శరీరానికి తగినంత నీరు అందుతోందని సూచిస్తుంది.

ఈ విషయాలను గుర్తుంచుకోండి

రోజూ 8- 10 గ్లాసుల నీరు త్రాగాలి. దాహం వేసే వరకు వేచి ఉండకండి.. అప్పుడప్పుడు నీరు త్రాగండి.

చక్కెర పానీయాలు లేదా సోడాకు బదులుగా సాదా నీటిని ఎంచుకోండి.

ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాసు నీరు త్రాగడం అలవాటు చేసుకోండి.

వ్యాయామం చేసిన తర్వాత లేదా ఎండలో ఉన్న తర్వాత పుష్కలంగా నీరు త్రాగాలి.

మూత్రపిండాల వ్యాధి ఉన్నవారు వైద్యుల సలహా మేరకు నీరు త్రాగాలి.

మూత్రం రంగుపై శ్రద్ధ వహించండి.. అది ముదురు పసుపు రంగులో కనిపిస్తే నీటి మొత్తాన్ని పెంచండి.

### ఆకు కూరల్లో

## రారాజు తెల్లగలిజేరు

**-ఆరోగ్య రహస్యాలు తెలిస్తే అసలు విడిచిపెట్టరు**



పునర్నవ అనేది శరీరం నుండి అనేక వ్యాధులను దూరంగా ఉంచడంలో సహాయపడే ఔషధం. సాధారణంగా ఇది మూలికల రూపంలో లభిస్తుంది కానీ ప్రజలు దీనిని మాత్రలు మరియు పొడి రూపంలో కూడా కొనుగోలు చేస్తారు.ప్రజలు మాత్రలు మరియు పొడి రూపంలో తీసుకోవడం సులభం అని భావిస్తారు. పునర్నవ మొక్కలో పొటాషియం నైట్రేట్ మరియు హైడ్రోక్లోరైడ్ పుష్కలంగా కనిపిస్తాయి. ఇవి వ్యాధి నివారణకు ప్రధాన కారకాలుగా పరిగణించబడతాయి. వర్షాకాలంలో పునర్నవ అనే ఎండిన మొక్క మళ్ళీ వికసించడం ప్రారంభిస్తుందని మీకు తెలియజేద్దాం. పునర్నవ భారతదేశం అంతటా, ముఖ్యంగా వేడి ప్రాంతాలలో సమృద్ధిగా కనిపిస్తుంది. ఈ మొక్క యొక్క ప్రత్యేకత ఏమిటంటే, ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కొత్త మొక్కలు ఉద్భవిస్తాయి మరియు వేసవి కాలంలో ఎండిపో తాయి. పునర్నవ శరీరం నుండి ఏ వ్యాధులను తొలగించడంలో సహాయపడుతుందో తెలుసుకుందాం.

పునర్నవలో కార్డియోప్రొటెక్టివ్ లక్షణాలు కనిపిస్తాయి. ఇది గుండె సజావుగా పనిచేయడానికి సహాయపడుతుంది. పునర్నవను తీసుకోవడం వల్ల గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి లేదా గుండె జబ్బులను నివారించడానికి మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. పునర్నవ సహాయంతో అనేక రకాల గుండె సంబంధిత వ్యాధులను నయం చేస్తుంది. సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల, ప్రజలు తరచుగా మూత్ర సంక్రమణ సమస్యను ఎదుర్కొంటారు. ఈ వ్యాధి పురుషులతో పాటు స్త్రీలను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ పరిస్థితిలో, పునర్నవ ఒక ఔషధంగా పనిచేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల మూత్ర నాళం క్లియర్ అవుతుంది. దీనితో పాటు, ఇది మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని కూడా నివారించవచ్చు. మూత్రపిండాల సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి పునర్నవను తినండి. ఒక పరిశోధన ప్రకారం, పునర్నవ మొక్క, కొన్ని ఇతర మూలికలను కలపడం ద్వారా వ్యాధిగ్రస్తమైన మూత్రపిండాలను ఆరోగ్యంగా మార్చవచ్చు. దీని వినియోగం మూత్రపిండాల సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

# ఫొటో' చెదరని జ్ఞాపకం









**రూపాలకు ప్రతిరూపాలు ఫోటోలు..**

**స్మార్ట్ ఫోన్లు, సెకనులో సెల్ఫీలతో యూత్ అప్డేట్**

**నేడు వరల్డ్ ఫోటోగ్రఫీ డే**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** చెదిరిపోని జ్ఞాపకం.. కాలానికి కళ్లెం వేసి, చరిత్ర చెక్కిలిపై చెరగని సంతకంలా మిగిలిపోయే అద్భుత చిత్రం.. 'నా అన్న వాళ్లను గుర్తుకు తెచ్చి, గుండె గూటిని తడిమే నృత్యం.. ఫోటో ఇలాంటి ఫోటో కాలక్రమంలో ఎన్నో మార్పులకు లోనైంది. ఆధునికి టెక్నాలజీ జత కలిసి, కొత్త రంగులు అద్దుకున్నది. నాడు ఏదో ఒక ప్రత్యేక సందర్భానికి, అదీ కొన్ని వర్గాలకే పరిమితమైనా, నేడు ప్రతి ఒక్కరికి చేరువైంది! ముఖ్యంగా ఫోటోగ్రఫీ' కి ఫిదా అవుతున్న యూత్, సెకనులో 'సెల్ఫీ తో సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నది! ఫోటో.. కోటి భావా లకు ప్రతీక.. కోట్లాది పదాల్లో.. లక్షలాది పంక్తుల్లో వేలాది పేజిల్లో.. వర్ణించినా కలగని అనుభూతి ఛాయా చిత్రంలో కలుగుతుంది. ఇది చెదరని జ్ఞాపకంగా మిగిలిపోతుంది అక్షరం, శబ్దం కన్నా దృశ్యం అత్యంత శక్తివంతమైనది.

**ఫోటోగ్రఫీ అంటే..!**

ఫోటో అంటే కాంతి.. గ్రఫీ అంటే రాత, ఫోటో అంటే కాంతితో రాయడమని అర్థం. 1820లో ఫ్రెంచి శాస్త్రవేత్త నిస్సోర్ ఫోటోతీసే పరికరాన్ని కనిపెట్టి తొలిఫోటో తీసినా ఒడిసి పట్టలేక పోయాడు. ఫోటోగ్రఫీకి ఆద్యుడిగా భావించే ఫ్రాన్స్ దేశానికి చెందిన ఎల్ జే డాగురే 1826 నుంచి దృశ్యాన్ని బందించేందుకు ఎడతెరపి లేకుండా శ్రమించాడు. కాలం ఆగిపోయినా, మనిషి లేకపోయినా మన ముందు ఆనాటి జ్ఞాపకాలు నిలిపే సజీవ చిత్రానికి ఆద్యుడు డాగురే. 1925 సంవత్సరం నాటి నుంచి ఫోటోగ్రఫీపై చాలా రకాల పరిశోధనలు జరుగుతునే ఉన్నాయి. ఫ్రెంచ్ దేశానికి చెందిన డాగురే ఒక రకమైన ఫోటో గ్రాఫిక్ ప్రాసెస్ కనిపెట్టి ఫోటోలు తీసి చూపించాడు. దీంతో అక్స్ అడ్ సెన్సెస్ అకాడమీ వారు డాగురేకు సన్మానం చేశారు. ఈ క్రమంలో ఫోటోగ్రఫీ ప్రాసెస్ గురించి డాగురే ప్రపంచానికి చాటాడు. చివరకు 1839 ఆగస్టు 18న డాగురే సిల్వర్ అయోడైడ్ విధానం ద్వారా దృశ్యాన్ని బందించాడు. ఈ విషయాన్ని ఆగస్టు 19న ప్రకటించడంతో ఈ రోజును ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

**మరవలేని జ్ఞాపకం..!**

మన అనుదిన జీవితంలో గతం తాలూకు జ్ఞాపకాలే ఫోటోలు అని చెప్పవచ్చు. ఫోటోలు తీయడానికి కెమెరా కాదు.. మేము చేస్తున్నాయి. అయినప్పటికీ కెమెరాతో తీసిన ఫోటో అందమే వేరు.. అనుభూతే వేరు.. చూచింది, చదివింది మరిచి పోవచ్చు కానీ చూసింది మరవడం అంత తేలిక కాదు. అది ఫోటోకే చెల్లుతుంది. దూరంగా ఉన్న వారికి జ్ఞాపకాలతో దగ్గర చేసేవి ఫోటోలు మాత్రమే అని చెప్పడంలో ఆశ్చర్యం లేదు. నేటి ఆధునీక యుగంలో ఫోటోగ్రఫీ రంగం పలు వినూత్న మార్పులకు లోనైంది. ఎవరి చేతిలో చూసినా స్మార్ట్ ఫోన్లు సెకనులో సెల్ఫీలతో యువత అపడేట్ చేస్తోంది.

Crime News ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

# పీఎఫ్ క్లెయిమ్ చేసుకుంటున్నారా?

### ఈ తప్పులు అస్సలు చేయకండి?.. లేదంటే..




ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలను అందించడానికి నిరంతరం కృషి చేస్తోంది. ఇటీవల క్లెయిమ్ సెటిల్మెంట్ ప్రక్రియను వేగవంతం చేసిన తర్వాత, ఇప్పుడు EPFO మరో పెద్ద పథకంపై పని చేస్తోంది.దీని ప్రకారం భవిష్యత్తులో ATM PF డబ్బును తీసుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ ప్రయత్నాలన్నీ ఉన్నప్పటికీ, ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో విత్‌డ్రా చేసుకోవడానికి ప్రయత్నించిన కోట్లాది మంది వాటాదారులలో, ప్రతి నలుగురిలో ఒకరి క్లెయిమ్ రిజెక్ట్ అయ్యింది. మింట్ నివేదిక ప్రకారం, గత ఏడాది మొత్తం 1.6 కోట్ల క్లెయిమ్‌లు రిజెక్ట్ అయినట్టు తెలుస్తోంది. కాబట్టి మీరు పీఎఫ్ విత్‌డ్రా చేసేప్పుడు ఈ క్రింది వాటిని ఒక సారి పరిశీలించండి.చిన్నపొరపాటు వల్ల కూడా PF డబ్బులు చిక్కుకుపోవచ్చు.

EPFO వ్యవస్థ.. మీ రికార్డులలో నమోదు చేయబడిన వివరాలన్నింటిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తుంది. మీ పేరు, పుట్టిన తేదీ లేదా ఉద్యోగంలో చేరిన, రిజైన్ చేసిన తేదీ స్పెల్లింగ్‌లో చిన్న తప్పు ఉన్న కూడా మీ %ళాఖీ% క్లెయిమ్‌ను రిజెక్ట్ అవుతుంది. ఆధార్ కార్డ్, %జూఖీూ% రికార్డులలో మీ పేరు కొద్దిగా భిన్నంగా ఉన్నా కూడా, క్లెయిమ్ రిజెక్ట్ అవుతుంది. కాబట్టి ఉద్యోగులు తమ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోండి. వాటిలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోండి.

**UAN, ఆధార్ లింక్ చేయకపోవడం**

ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతీది మన ఆధార్‌తో లింక్ చేయబడి ఉంటుంది. EPFO వ్యవస్థ కూడా ఆధార్ లింకింగ్‌పై ఎక్కువగా ఆధారపడి ఉంది. మీ (యూనివర్సల్ అకౌంట్ నంబర్) ఆధార్‌తో లింక్ చేయకపోతే, PF క్లెయిమ్ ప్రక్రియ ఆగిపోతుంది. మీరు KYC అప్‌డేట్ చేసుకున్నప్పుడు కొన్ని సార్లు EPFO పోర్టల్‌లో ఆమోదించబడింది అని కనిపి స్తుంది, కానీ అదే సమాచారం బ్యాకెండ్‌లో నిలిచి పోయింది. ఈ సాంకేతిక లోపం కారణంగా, చాలా మంది ప్రజలు నెలల తరబడి తమ PF డబ్బుల కోసం వేచి చూడాల్సి వస్తుంది.

**రెండు UAN నంబర్లు ఉండటం**

మనం ఒక కంపెనీ నుంచి మరో కంపెనీకి మారినప్పుడు అక్కడ మనకు మళ్లీ కొత్త పీఎఫ్ అకౌంట్‌తో పాటు, కొత్త UAN నంబర్‌ను ఇస్తారు. కానీ ఇలా చేయడం తప్పు. మీరు వేరే కంపెనీకి వెళ్లినప్పుడు.. మీ పాత UAN నెంబర్‌నే ఇచ్చి పీఎఫ్‌ను మెర్జ్ చేసుకోండి. EPFO నిబంధనల ప్రకారం, ఒక వ్యక్తికి ఒకే UAN ఉండాలి. రెండు UANలు ఒకే మొబైల్ నంబర్‌కు లింక్ చేయబడితే, వాటిని విలీనం చేయడం మరింత కష్టమవుతుంది. అటువంటి సందర్భాలలో, %ళాఖీ% క్లెయిమ్ రిజెక్ట్ అవ్వడం లేదా.. వెరిఫికేషన్‌లో ఉండిపోవడం జరుగుతుంది.

**బ్యాంక్ వివరాల సరైన సమాచారం అవసరం.**

PF క్లెయిమ్ ఫారమ్ నింపేటప్పుడు తప్పు బ్యాంక్ డీటెయిల్స్ కరెక్ట్‌గా ఉండేలా చూసుకోండి. బ్యాంక్ ఖాతా నంబర్ లేదా %×ఖీూజ% కోడ్, తప్పు యజమాని పేరు లేదా అసంపూర్ణ సమాచారం వంటి చిన్న పొరపాటు వల్ల కూడా మీ క్లెయిమ్ తిరస్కరించబడుతుంది. ఇదే కాకుండా అకౌంట్ డీటెయిల్స్‌లో మన కుటుంబ సభ్యుల పేర్లు తప్పుగా పడిన కూడా క్లెయిమ్ ఆగిపోతుంది. ఉదహరణకు( తండ్రి పేరుకు బదులుగా తల్లి పేరు రాయడం లేదా జీవిత భాగస్వామి పేరును తప్పుగా పూరించడం వంటివి).

**PF క్లెయిమ్ తిరస్కరణను ఎలా నివారించాలి?**

PF క్లెయిమ్ తిరస్కరణను నివారించడానికి ఉత్తమ మార్గం ఏమిటంటే.. ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం. దీని కోసం, మీ EPFO సంబంధిత సమాచారం, పత్రాలన్నింటినీ ఎల్లప్పుడూ అప్‌డేట్ చేసుకొని ఉంచండి. వాటిలో ఎలాంటి కరెక్షన్స్ లేకుండా చూసుకోండి. మీరు పీఎఫ్ క్లెయిమ్ చేసే ముందు మీ ఆఫీస్ యజమాని నుండి అన్ని సమాచారాన్ని ధృవీకరించడం కూడా చాలా ముఖ్యం. దీనితో పాటు, మీకు ఏదైనా సాంకేతిక లేదా ప్రక్రియ సంబంధిత సమస్య ఉంటే, మీ సమస్యను త్వరగా పరిష్కరించుకోవడానికి %జూఖీూ% గ్రీవెన్స్ పోర్టల్‌ను ఉపయోగించండి. పైన పేర్కొన్న అంశాలను పాటించడం ద్వారా PF క్లెయిమ్ తిరస్కరణను నివారించవచ్చు.

### అన్నింటిని వెనక్కి నెట్టి

## నం.1గా నిలిచిన ఎలక్ట్రిక్ స్కూటర్!



భారత మార్కెట్లో ఎలక్ట్రిక్ స్కూటర్లకు డిమాండ్ రోజురోజుకూ వేగంగా పెరుగుతోంది. కానీ జూలైలో ఏ స్కూటర్ అత్యధికంగా అమ్ముడైందో మీకు తెలుసా? ఈ కాలంలో దేశంలోని పెద్ద కంపెనీలు బలమైన అమ్మకాలను నమోదు చేశాయి. దీనిలో మొదటి పేరు టీవీఎస్. ఇది అమ్మకాలలో అన్ని ఈవీలను వెనుకేసింది.

**అగ్రస్థానంలో టీవీఎస్ మోటార్:**

జూలై 2025లో TVS మోటార్ మొత్తం 22,256 యూనిట్లను విక్రయించింది. ఈ సంఖ్య సంవత్సరానికి 13.23 శాతం వృద్ధిని సూచిస్తుంది. TVS iQube వంటి కంపెనీ అత్యంత ప్రజాదరణ పొందిన మోడల్‌లు ఈ పనితీరులో ముఖ్యమైన పాత్ర పోషించాయి.

**రెండో స్థానంలో బజాజ్ ఆటో:**

బజాజ్ ఆటో అమ్మకాల పరంగా రెండవ స్థానంలో నిలిచింది. జూలైలో కంపెనీ 19,683 యూనిట్లను విడుదల చేసింది. ఇది గత సంవత్సరం కంటే 10.80 శాతం ఎక్కువ. దీనితో పాటు చేతక్ EV కి పెరుగుతున్న డిమాండ్ బజాజ్ గణాంకాలను బలోపేతం చేసింది.

**ఓలా ఎలక్ట్రిక్‌కు భారీ నష్టం:**

ఓలా ఎలక్ట్రిక్ మూడవ స్థానంలో ఉంది. కంపెనీ అమ్మకాలు గత సంవత్సరంతో పోలిస్తే 57.29 శాతం తగ్గి కేవలం 17,852 యూనిట్లకు చేరుకున్నాయి. గతంలో ఎలక్ట్రిక్ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయించిన ఓలా ఈసారి కఠినమైన సవాలును ఎదుర్కొంది.

**అథర్ ఎనర్జీ బలమైన పునరాగమనం:**

అమ్మకాల పరంగా ఏథర్ ఎనర్జీ నాల్గవ స్థానాన్ని దక్కించుకుంది. అద్భుతమైన వృద్ధిని కూడా నమోదు చేసింది. కంపెనీ అమ్మకాలు 59.04 శాతం పెరిగి 16,251 యూనిట్లకు చేరుకున్నాయి. ఏథర్ 450%, 450 వంటి మోడల్స్ చాలా మంది వినియోగదారులను ఆకర్షించాయి. ఐదవ స్థానంలో హీరో మోటోకార్ప్ EV విభాగంలో సంచలనం సృష్టించింది. కంపెనీ అమ్మకాలు 107.20% పెరిగి 10,501 యూనిట్లకు చేరుకున్నాయి. ఈ వృద్ధిలో విడా సిరీస్ స్కూటర్లు గణనీయమైన పాత్ర పోషించాయి.

**టీవీఎస్ ఐక్యూబ్ :**

టీవీఎస్ ఐక్యూబ్ లైనప్ ఇప్పుడు 2.2% బ్యాటరీ కలిగిన బేస్ వేరియంట్‌తో ప్రారంభమవుతుంది. ఈ వేరియంట్‌కు 75 కి.మీ పరిధిని క్లెయిమ్ చేస్తుంది. ఈ వేరియంట్‌కు 0 నుండి 80 శాతం వరకు ఛార్జింగ్ సమయం 2 గంటలు ఉంటుందని, అన్నిమోడల్‌లు 950% ఛార్జర్‌తో ప్రామాణికంగా వస్తాయి. బేస్ ఐక్యూబ్ గరిష్ట వేగం గంటకు 75 కి.మీ కంటే కొంచెం తక్కువగా ఉంటుంది. బరువు 115 కి.గ్రా. సీటు కింద స్టోరేజీ ప్రాంతం కొద్దిగా తక్కువగా ఉంటుంది.

## ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వజ్రం

ప్రపంచంలోనే అతి పెద్ద వజ్రం కనుగొనబడింది. ఈ అరుదైన, భారీ వజ్రం ఆఫ్రికాలో అత్యంత వజ్రాలు అధికంగా ఉండే ప్రాంతాలలో ఒకటైన బోట్స్వానాలోని కరోవే వజ్ర గనిలో కనుగొనబడింది.దీనిని కెనడియన్ మైనింగ్ కంపెనీ లుకారా డైమండ్ కనుగొంది. ఇది రత్నం-నాణ్యత గల వజ్రం. ఇది కుల్లినన్ డైమండ్ తర్వాత ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వజ్రం. ఈ వజ్రం బరువు 2,492 క్యారెట్లు. ఇది ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వజ్రంగా నిలిచింది. దీనిని ఆగస్టు 2024లో కెనడియన్ మైనింగ్ కంపెనీ లుకారా డైమండ్ కార్ప్ కనుగొంది. ప్రపంచంలోనే అతిపెద్ద వజ్రం కుల్లినన్ వజ్రం. దీని బరువు 3,106 క్యారెట్లు.

### భారతదేశంలోని ఈ జిల్లాలో

# రెండు దేశాల రైల్వే స్టేషన్లు.. ఎక్కడో తెలుసా?

భారతీయ రైల్వేలు ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద రైలు నెట్‌వర్క్. అ ఆలాగే ఆసియాలో రెండవ స్థానంలో ఉంది. 67 వేల కిలోమీటర్ల కంటే ఎక్కువ పొడవున్న ట్రాక్‌పై ప్రతిరోజూ 13 వేలకు పైగా రైళ్లు నడుస్తాయి.లక్షలాది మంది ప్రయాణికులను వివిధ గమ్యస్థానాలకు చేర్చుతున్నాయి. నివేదికల ప్రకారం.. దేశవ్యాప్తంగా సుమారు 7349 రైల్వే స్టేషన్లు ప్రయాణికులను అనుసంధానిస్తున్నాయి. వీటిలో పెద్ద టెర్మినల్స్, జంక్షన్లకు చిన్న హాల్ట్‌లు ఉన్నాయి. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు ఈ స్టేషన్ల గుండా ప్రయాణించి తమ గమ్యస్థానాన్ని చేరుకుంటారు.భారతదేశంలోని వివిధ జిల్లాల్లో రైల్వే స్టేషన్లు ఉన్నాయి. కానీ బీహార్‌లోని మధుబని జిల్లా మిగతా వాటి కంటే ప్రత్యేకమైనది. ఇక్కడ ఒక రైల్వే స్టేషన్ ఉంది. ఇది భారతదేశానికి అనుసంధానించి ఉండడమే కాకుండా కాకుండా పొరుగు దేశమైన నేపాల్‌కు కూడా నేరుగా అనుసంధానించబడి ఉంది.భారతదేశంలోని చివరి రైల్వే స్టేషన్ మధుబని జిల్లాలోని జయనగర్‌లో



ఉంది. నేపాల్ సరిహద్దు ఇక్కడి నుండే ప్రారంభమవుతుంది. నేపాల్ రైల్వే స్టేషన్ కూడా ఇక్కడ నిర్మించారు. రెండింటినీ అనుసంధానిం చడానికి ఒక ప్రత్యేక ఓవర్‌బ్రిడ్జిని నిర్మించారు.జైనగర్ రైల్వే స్టేషన్ భారతదేశం నుండి చివరి స్టేషన్‌గా పరిగణిస్తారు. దీని తరువాత సరిహద్దు దాటిన తర్వాత నేపాల్ రైల్వే స్టేషన్ కనిపిస్తుంది. అందుకే ఈ ప్రదేశం ప్రయాణికులు, రైల్వే నెట్‌వర్క్ పరంగా చాలా ప్రత్యేకమైనదిగా ఉంది.భారతదేశం - నేపాల్ నుండి ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు ఈ రైల్వే స్టేషన్ల ద్వారా ప్రయాణిస్తారు. ఈ స్టేషన్లు రెండు దేశాలను అనుసంధానించడానికి ఒక ముఖ్యమైన మార్గంగా ఉన్నాయి.నేపాల్ వెళ్లే ప్రయాణికులు ఈ మార్గం గుండా ప్రయాణించడానికి కఠినమైన తనిఖీలు చేయించుకోవాలి. ప్రయాణికులు తమ లగేజీ, పత్రాలను తనిఖీ చేసిన తర్వాతే మరొక దేశం రైల్వే సరిహద్దులోకి ప్రవేశించడానికి అనుమతిస్తారు.

# బహుజనులకు పోరాటస్ఫూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్...

◆ తెలంగాణ ఉద్యమంతోనే మహనీయులు వెలుగులోకి ◆ చరిత్ర తెలియకూడదనే రాజ్యాంగం పట్టుకుంటలేరు ◆ మహనీయుల స్ఫూర్తితో ఎదిగితే కుట్రలు చేస్తున్నరు ◆ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను చంపినట్లే తనను అంతం చేయాలని చూస్తుడ్లు ◆ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**రామగిరి, ఆగస్టు 18(ది క్రైమ్ న్యూస్):-** బహుజన వర్గాలకు పోరాట స్ఫూర్తి సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. నవాబులను ఓడించి తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మంథనిలోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 375ఏండ్ల క్రితమే సర్ధార్ సర్వాయిపాపన్న గొప్ప సందేశం ఇచ్చారని గుర్తు చేశారు. ఆనాడు ఖిలాసాపూర్ కేంద్రంగా పోరాటాన్ని ప్రారంభించి గోల్కొండ ఖిలా ఎక్కి రాజుల పరిపాలనను అంతమొందించి ఏడు నెలలు రాజ్యం ఏలాడని ఆయన వివరించారు. దేశంలో మహనీయుల చరిత్రను తెలియనీయకుండా కప్పి పుచ్చే ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయని మనం ఆలోచన చేస్తే అర్థం అవుతుందన్నారు. తెలంగాణ ఉద్యమం మూలంగానే అనేక మంది మహనీయులు వెలుగులోకి వచ్చారని అన్నారు. చాకలి ఐలమ్మ, కొమురంభీం, దొడ్డికొమురయ్య, సర్వాయి పాపన్నలాంటి మహనీయులను స్మరించుకోవడానికి ఉద్యమమే కారణం అన్నారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణాన్ని ఏలా సాధించుకున్నామో అదే స్ఫూర్తితో గోల్కొండ ఖిల్లాను సర్వాయి పాపన్న ఏలాడన్నాడు. సర్వాయి పాపన్న వారసుడిగా మంథనిలో తాను బహుజనుల కోసమే ఆరాటపడుతున్నానని, సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన తాను మహనీయుల స్ఫూర్తితో ఎమ్మెల్యే అయి రాజులుగా చెలామణి అవుతున్న ఒక కుటుంబ కబంధ హస్తాల్లో నలిగిపోతున్న ఈ సమాజాన్ని మెల్కొల్పాని తపన పడుతున్నానని అన్నారు. అయితే ఈ నియోజకవర్గంలో రాజ్యాంగం అర్థం కాకపోవడం, మహనీయుల చరిత్రను తెలుసుకోకపోవడం మూలంగా కేవలం నాలుగేండ్ల మూడ నెలల్లోనే అధికారం కోల్పోయామన్నారు. ఇక్కడ మహనీయుల చరిత్రను తెలియకుండా చేస్తున్నారని, కేంద్రంలో రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతుంటే ఇక్కడ మాత్రం రాజ్యాంగం ముట్టుకోవడం లేదన్నారు. రాజ్యాంగం అర్థం అయితే ఆ కుటుంబం పాలన సాగదనే ఆలోచనలో ఉన్నారని, అసలు రాజ్యాంగం వచ్చిందే బహుజనుల కోసమని, ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసమని ఆయన వివరించారు. రాజ్యాంగం లేకపోవడం, స్వాతంత్ర్యం రాకపోవడం మూలంగానే ఆనాడు సర్వాయి పాపన్న ఏడు నెలలే పాలన చేశారన్నారు. ఆతర్వాత ఆయనను ఎలా చంపేశారో అదే రీతిలో తనను అంతం చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. మహనీయుల చరిత్ర కంటే మా కుటుంబం చరిత్రపైనే చర్చ జరుగాలనే ఆలోచనలోకాంగ్రెస్ పార్టీ ఉందని, ఈ క్రమంలో తాను మహనీయుల వారసుడిగా ముందుకు వెళ్తేంటే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. నాలుగేండ్లు కాదని నలుబై ఏండ్లు అధికారంలో ఉండే దిశగా బహుజనులంతా ఆలోచన చేయాలన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను వందకు వందశాతం ముందుకు తీసుకెళ్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.





## తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక



◆ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్పల్లి ఆగస్టు 18 (ది క్రైమ్ న్యూస్):** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కూకట్పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ కమాన్ ఎదురుగా ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అని అన్నారు.



సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి స్ఫూర్తిగా నిలిచిన సర్వాయి పాపన్న వీరగాథను పాపన్న జయంతి సందర్భంగా స్మరించుకున్నారు. ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా సబ్బండ వర్గాలను ఏకం చేసి, పాపన్న పోరాడిన తీరు గొప్పదని గుర్తు చేశారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పాండుగౌడ్, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, ఆంజనేయ ప్రసాద్ గౌడ్, రాందాస్ గౌడ్, పోశెట్టిగౌడ్, బ్రహ్మానంద గౌడ్, రామస్వామి, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, గుడ్ల శ్రీనివాస్, శ్రీశైలం గౌడ్, సందీప్ గౌడ్, రవీందర్, నాగరాజు, ఖలీమ్, గౌస్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

◆ విగ్రహాల ఏర్పాటు కు ఆన్లైన్ ద్వారా సమాచారం అందించాలి నిబంధనలకు లోబడి నడుచుకోవాలి

**రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** ఈ నెల 27న బుధవారం నాడు వినాయక చవితి పండుగ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల్ జోన్ పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. ఈ ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు విగ్రహం ప్రతిష్టించే రోజు నిమజ్జనం చేసే తేదీ సమయం ప్రదేశం ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు అదేవిధంగా మండప నిర్వహకులు గణపతి కమిటీ సభ్యులు వాలంటీర్ల వివరాలు ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జిల్లాలోని పట్టణాలలో మరియు గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత



కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు. మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు తప్పని సరిగా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సీపీ తెలిపారు.

## కూకట్పల్లిలో దారుణం ఒంటరిగా ఉన్న మైనర్ బాలిక హత్య

కూకట్పల్లి ఆగస్టు 19 (ది క్రైమ్ న్యూస్): కూకట్పల్లిలో దారుణ ఘటన చోటు చేసుకుంది. కూకట్పల్లిలోని సంగీత్ నగర్ ప్రాంతంలో సోమవారం మైనర్ బాలిక సహస్రాణి (12) దారుణ హత్యకు గురైంది. ఉదయం బాలిక తల్లిదండ్రులైన రేణుక, కృష్ణ ఉద్యోగరీత్యా పనికి వెళ్లడంతో ఒంటరిగా ఇంట్లోనే ఉన్న బాలిక సహస్ర దారుణ హత్యకు గురైంది. మధ్యాహ్నం తండ్రి కృష్ణ ఇంటికి చేరుకునేసరికి రక్తపు మడుగులో బెడ్ పైన బాలిక సహస్ర మృతి చెంది ఉండడాన్ని గమనించి బోరుని విలపించాడు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. దుండగుడు ఒక్కడే ఈ హత్య చేసినట్లు పోలీసుల ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం, సమీపంలోని సీసీ కెమెరాలు ద్వారా ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని కూకట్పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## మహారాష్ట్ర వరదలో గల్లంతైన జగిత్యాల జిల్లా వాసులు..



**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని టిఆర్ నగర్ కు చెందిన నలుగురితో పాటు మహారాష్ట్రకు చెందిన కారు డ్రైవర్ ఆదివారం అర్ధరాత్రి మహారాష్ట్రలోని ఉద్గిర్ వద్ద వరద ప్రవాహంలో గల్లంతయ్యారు.వరదలో కొట్టుకుపోయిన వారిలో షేక్ అఫ్రీన్ తన భర్త సలీం కు ఫోన్ చేసి వరద ప్రవాహంలో కొట్టుకుపోతు న్నామని, పిల్లల్ని మంచిగా చూసుకోవాలని రోధిస్తూ చెప్పిందని, తర్వాత ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుందని స్థానికులు తెలిపారు. వీరంతా బోధన్ కు సుమారు 150 కిలో మీటర్ల దూరంలోని ఓ బాబా వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. గల్లంతైన వారిలో అఫ్రీనా తో పాటు హసీనా, సమీనా, ఆఫ్రీన్, అబ్బు అనే యువకుడు, మహారాష్ట్ర కు చెందిన కారు డ్రైవర్ ఉన్నారు. వీరిలో అబ్బు వరద నీటి ప్రవాహం నుండి ప్రాణాలతో బయటపడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసినట్టు సమాచారం. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బహుజన చక్రవర్తి, దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్





**రామగిరి, ఆగస్టు 18(ది క్రైమ్ న్యూస్):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి పురస్కరించుకొని ఈరోజు ఆర్జి-త్రీ అండ్ ఏపీఏ ఏరియా గౌడ కులస్తుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ సెంటర్ సెంటనరీ కాలనీ రామగిరి మండలంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మాటాడుతూ, బహుజన చక్రవర్తి దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ రఘునాథపల్లి మండలం,ఖిలా షాపూర్ గ్రామం లో ఆగస్టు 18,1650 సంవత్సరంలో సగోని ధర్మన్న, సర్వమ్మ లకు జన్మిచండన్నారు.పాపన్న ఏలాంటి వారసత్వ నాయకత్వం లేకున్నా బహుజన చక్రవర్తిగా వెలుగొందాడు,మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచాడని,పూలే కంటే ముందే సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతికై,బహుజన సామ్రాజ్య స్థాపనకు కృషి చేశాడు.బహుజనులు ఏకమై పోరాడితే రాజాధికారం వస్తుందని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.17వ శతాబ్దంలోనే సొంత సైన్యంతో దాడి చేసి దక్కన్ పీఠభూమిలో తొలి బహుజన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వీరుడు శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. జయంతి సందర్భంగా ఇవి మా మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, ఆర్జి- త్రీ అండ్ ఏపీఏ ఏరియా గౌడ కులస్తులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్జి- త్రీ అండ్ ఏపీఏ ఏరియా గౌడ కులస్తులు కలిసి తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ శాలువా లతో సత్కరించారు.

## పేద విద్యార్థులను ఆదుకుంటాం

- టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు ఆర్థిక పరిస్థితులు అనుకూలించని పేద విద్యార్థులను ఆదుకుంటామని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి జన్మదిన సందర్భంగా హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ తరఫున పాలకుర్తి నియోజకవర్గం లోని 14 మంది పేద విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం రూ.4.84 లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో కలిసి ఝాన్సీ రెడ్డి విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పేద బిడ్డల విద్యకు అడ్డంకులు రావద్దనే ఉద్దేశంతో పాలకుర్తి నియోజకవర్గం లోని పేద బిడ్డలను గుర్తించి ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, పేద విద్యార్థులకు ఇచ్చిన మాట మేరకు ఈ సాయం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నాయని, పేదల పట్ల మా నిబద్ధత ఎవరు శంకించలేనిదన్నారు. కష్టకాలంలో కాపాడుకున్న పాలకుర్తి నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా గెలిపించుకుంటామని, నియోజకవర్గంలో అభివృద్ధి వేగం పెంచుతామన్నారు. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలకు అవకాశాలు దక్కుతాయని, తమపై బురద చల్లే వారికి తగు రీతిలో బుద్ధి చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన స్వరూప భారీ వర్షాలకు తన ఇండ్లు కూలిపోయిందని, తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి మండలం రాఘవ పూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బొబ్బిలి సత్యనారాయణ పెద్ద బొంకూరు గ్రామంలో సర్వే నెంబర్ 534 లో 6 ఎకరాల భూమి ఎల్.ఆర్.ఎస్ అనుమతులు తీసుకోకుండా విచ్చలవిడిగా ఓపెన్ ప్లాట్లు అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గోనెల రవి, ఎన్.లక్ష్మీ, ఓదెలు, రాజమల్లు గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి 59వ సర్వే నెంబర్ లో భూమి గత 40 సంవత్సరాలుగా పూర్వీకుల నుండి సాగు చేసుకుంటున్నారని, ఆ భూమి ప్రస్తుతం తన కబ్జాలో ఉందని, తనకు ఎటువంటి పట్టా లేదని మోకా పై సర్వే చేయించి పట్టాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల, దీక్ష తో ఏదైనా సాధించవచ్చు

**- కేశోరాం ప్లాంట్ అధిపతి మందల శ్రీనివాస్ రేడ్డి**







**రామగిరి, ఆగస్టు 18(ది క్రైమ్ న్యూస్):-** విద్యార్థులు నేర్చుకోవాలనే ఆరాటం, ఆతృత ఉంటేనే రాణిస్తారని, మారుతున్న సమాజానికి అనుగుణంగా పరిజ్ఞానం పెంచుకుంటేనే పోటీ ప్రపంచంలో రాణిస్తారని కేశోరాం ప్లాంట్ అధిపతి మందల శ్రీనివాస్ రేడ్డి అన్నారు. మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో కొత్తగా చేరిన నూతన విద్యార్థులకు సోమవారం ఓరియేంటేషన్ కార్యక్రమం ప్రిన్స్ పాల్ బి.విష్ణువర్ధన్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిధిగా కేశోరం ప్లాంటు అధిపతి శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అతిధులుగా పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ హజరై ప్రసంగించారు. శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సబ్జెక్టుకు సంబందించిన విషయ పరిజ్ఞానం ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బేసిక్ పరిజ్ఞానంతో పాటు విషయ పరిజ్ఞానం నేర్చుకోవాలని సూచించారు. నేటి కాలంలో మంచి సౌకర్యాలు ఉన్నా వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరిశ్రమకు కావాల్సిన నైపుణ్యాలు దోరకడం లేదన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, వీరిని ఆదర్శంగా తీసుకొవాలన్నారు. కష్టపడితేనే ఫలితం ఉంటుందన్నారు. డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతను గుర్తెరిగి చదువుకోవాలన్నారు. గొప్పగా ఆలోచన చేయాలన్నారు. శ్రమ, కష్టంతోనే అనుకున్న లక్ష్యాన్ని సాధించు కోగలరన్నారు. దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థుల నడవడికపై కన్నేసి ఉంచాలన్నారు. వైస్ ప్రిన్సాల్ ఎం ఉదయ్కుమార్ నియమనిబంధనలు వివరించారు. ఇటీవల నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అతిధులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో మంథని సిఐ కె రాజుగౌడ్, రామగిరి ఎస్ఐ ఐ శ్రీనివాస్, టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, పోషకులు పాల్గోన్నారు.

## రేజంగ్ల రజ్ కలశ యాత్ర యాదవుల శౌర్యానికి ప్రతీక

**- యాత్రకు యాదవుల ఘన స్వాగతం**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని కమాన్ వద్ద రేజంగ్ల రజ్ కలశ యాత్రకు అఖిల భారత యాదవ మహాసభ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్, తమ్మడబోయిన ఓదెలు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఘన స్వాగతం పలికారు. కమాన్ నుండి జండా వరకు యాత్ర కొనసాగించిన అనంతరం కలశనాకి వందనం చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన సైనికుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్ ఆద్వర్యంలో తలపెట్టిన యాత్రను ఉద్దేశించి పెద్దపల్లి మండలం మాజీ సైనికుడు మేకల విజయ్ కుమార్ యాత్ర విశేషాలను వివరించారు. 1962లో భారతదేశం, చైనాతో యుద్ధం చేస్తున్న సమయంలో చైనా సైనికులతో వీరోచితంగా పోరాటం చేసి సుమారు 3000 పైచిలుకు చైనా సైనికులను చంపి 114 మంది యాదవ సైనికులు వారి రక్తాన్ని చిందించి వీరమరణం పొందారని తెలిపారు. అట్టి రక్తంతో కలిసిన మట్టిని కలశంలో వేసుకొని దేశవ్యాప్తంగా పర్యటన చేస్తూ అహిర్ రెజిమెంట్ ను పునరుద్ధరణ చేయాలని గొప్ప సంకల్పంతో ఈ యాత్ర సాగుతున్నదని, ఈ యాత్ర భారతదేశ దేశభక్తికి సంబంధించిన అంశం అని, యాదవుల శౌర్యానికి ఒక ప్రతీకని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పోసాని శ్రీనివాస్ యాదవ్, రాజం మహంత కృష్ణ, అట్ల సాగర్ యాదవ్, మల్లెతుల నాగరాజు యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, ధారవేణి పోచం యాదవ్, ఆసరి రాయమల్లు యాదవ్, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళి

## ● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఘన నివాళులు అర్పించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర, ముఖ్య అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోరారు.వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని అన్నారు. గోల్కొండ కోట నుంచి ఈ ప్రాంతాన్ని ఆయన పాలించారని, ప్రతి వర్గాన్ని తన పాలనలో కలుపుకొని వెళ్లారని అన్నారు. ఔరంగ జేబ్ ప్రపంచంలో మంచి కీర్తి సంపాదిస్తున్న సమయంలో ఒక సామాన్య వ్యక్తి నుంచి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని పరిపాలన చేసే స్థాయికి పాపన్న గౌడ్ ఎదిగారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం పాపన్న గౌడ్ పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగా రెడ్డి, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఎం.అంజయ్య గౌడ్, మాజీ ఎం పి పి గోపగాని సారయ్య గౌడ్, గౌడ సంఘాల నాయకులు బాలసాని వెంకటేశం గౌడ్, జాగిరి అంజి గౌడ్, పడాల సతీష్ గౌడ్, మూల మల్లేశం గౌడ్,బొబ్బిలి రాజమౌళి గౌడ్, కొండ సుజాత గౌడ్, బీసీ నాయకులు తాడూ రి శ్రీమాన్, నరేంద్ర, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గతం కంటే 6 వేల మెట్రిక్ టన్నుల అధికంగా యూరియా రైతులకు సరఫరా

● ప్రస్తుత అవసరాలకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలి ● ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపు ● నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుంది ● ఆగస్టు 26 న విదేశాలలో ఉద్యోగ అవకాశాల పై యువతకు అవగాహన కల్పన ● టాస్క్ కోర్సులలో నిరుద్యోగ యువత రిజిస్టర్ చేసుకోవాలి ● యూరియా లభ్యత, ఇందిరమ్మ ఇండ్ల, యువతకు ఉపాధి తదితర అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గత సంవత్సరం కంటే 6000 మెట్రిక్ టన్నులు అధికంగా నేటికీ రైతులకు యూరియా సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, టామ్ కామ్, ఏటిసి/ఐటిఐ సీట్ల లభ్యత, టాస్క్, ఎన్.ఎ.సి వివరాలు, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల జారీ వంటి పలు అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రస్తుత వానాకాలం సీజన్ లో గత సంవత్సరం కంటే నేటికీ 6 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అధికంగా సరఫరా చేశామని అన్నారు. మన జిల్లాలో వానాకాలం సీజన్ పంటకు 28 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు అ19 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేశామని, ప్రస్తుతం మన వద్ద 2500 మెట్రిక్ టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని , రేపటి వరకు 300 మెట్రిక్ టన్నుల, ఆగస్టు 24న మరో 100 మెట్రిక్ టన్నులు ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి వస్తాయని అన్నారు. రాబోయే రోజులలో జిల్లాకు యూరియా రేక్ మూమెంట్ ద్వారా కూడా స్టాక్ వస్తుందని, అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , ముందస్తుగా స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.రైతులు యూరియా బ్యాగ్ పొలాలలో ఒకేసారి కాకుండా 15 రోజులు గ్యాప్ ఇచ్చి చల్లితే మరింత మెరుగ్గా ఫలితాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. గత పది రోజులుగా ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి 1500 మెట్రిక్ టన్నులు రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేకంగా తెచ్చుకున్నామని అన్నారు. ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాలలో మహారాష్ట్ర లకు అక్రమంగా కొంత యూరియా తరలి వెళుందని సమాచారం అందిందని, ఆ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా పెద్దపల్లి జిల్లాలో కూడా అవసరమైన చోట చెక్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో 6400 పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, ఇప్పటి వరకు 3926 లబ్దిదారులు ఇండ్లకు ముగ్గు పోసుకున్నారని, 1466 వరకు బేస్మెంట్ వరకు నిర్మాణాలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో 19 కోట్ల 52 లక్షలు జమ అయ్యాయని అన్నారు పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేందుకు వీలుగా స్వశక్తి మహిళా సంఘాల నుంచి 4 కోట్ల 9 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, మహిళా సంఘం లో సభ్యత లేని 10 మంది నిరు పేద కుటుంబాలకు కలెక్టరేట్ నుంచి లక్ష రూపాయలు చొప్పున రుణం కింద అందించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుక 5 రూపాయల 50 పైసలకే సరిపడా చేస్తున్నామని , మేస్త్రి కూడా ఎక్కువగా డబ్బులు తీసుకోకుండా జాగ్రత్తలు పాటించామని, ఇసుక, మట్టి ఉచితంగా సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పనులు గ్రౌండ్ చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన 12 వేల 165 మంది కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేశామని, మరో 30 వేల సభ్యుల కొత్తగా రేషన్ పరిధిలోకి చేర్చడం జరిగిందని, మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చే నూతన దరఖాస్తులను కూడా పరిశీలిస్తున్నామని, నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు.యువతకు ఉపాధి కల్పన కోసం జిల్లాలో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. అగ్ని వీర్ క్రింద సైన్యంలో ఎంపిక అయ్యేందుకు ఆసక్తి గల 200 అభ్యర్థులకు సింగరేణి ఎన్టీపీసీ సహకారంతో ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. టామ్ కామ్ క్రింద విదేశాలలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల కోసం ఆసక్తి గల యువకులు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. విదేశాలలో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 26న కలెక్టరేట్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, దీని జిల్లాలోని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.న్యాక్ కేంద్రం ద్వారా వినోద రంగంలో మూడు నెలల అందిస్తున్నామని, దీనికి చెల్లించాల్సిన ఫీజులో జిల్లా యంత్రాంగం నుంచి కొంత సబ్సిడీ అన్నారు. పెద్దపల్లి రీజినల్ టాక్ కేంద్రం ద్వారా కోర్సులు నేర్చుకున్న యువతకు మల్టీనేషనల్ కంపెనీలలో 3 నుంచి 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభిస్తున్నాయని, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల నుంచి పాసైన నిరుద్యోగులు ముందుకు వచ్చి కోర్సులకు టాస్క్ కోర్సులలో రిజిస్టర్ కావాలని అన్నారు. ఐటిఐ, ఏటీసీ కేంద్రాలలో అవసరమైన ఆధునిక యంత్రాలను అందుబాటులో పెట్టామని, ఈ కోర్సులలో సీటు కోసం ఆగస్టు దరఖాస్తుల స్వీకరిస్తామని, టాటా గ్రూప్ సహకారంతో ఏటీసీ కేంద్రాలను నడుపుతున్నామని, ఈ కోర్సులు చేసిన యువతకు మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అప్రమత్తతో అధికార యంత్రాంగం ఉందని, 4 కల్వర్టు లు వరదల్లో మునగగా, 2 దెబ్బతిన్నాయని వీటి మరమ్మత్తుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఎల్లంపల్లి నుంచి వస్తున్న వరదను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది

## ● ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**ఇల్లంతకుంట, ఆగస్టు 18,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అంతగిరిలో సోమవారం నిర్వహించిన శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరవగా ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలతో ఆశీర్వాదాలు అందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ముంపుకు గురైన ప్రాంతం కావడంతో కమిటీ లేక ఆలయం అభివృద్ధికి నోచుకోలేదని నూతన పాలకవర్గం కలిసికట్టుగా అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వం అండగా ఉంటుందని నిదులకై ముఖ్యమంత్రిని, దేవాదాయశాఖా మంత్రితో పాటు జిల్లాస్థాయిలో కలెక్టర్ సహాయాన్ని కోరతానని పేర్కొన్నారు.ఆలయ చైర్మన్ ,సభ్యులు భక్తులకు అందుబాటులో ఉంటూ ఆలయాభివృద్ధికి పాటుపడాలని కోరుతూ నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ నూతన చైర్మన్ కోలపురి అంతగిరి, ఆలయ కార్య నిర్వహణ అధికారి మారుతీ రావు, సభ్యులు గొట్టపర్తి ముత్యం, చెన్ని పోచవ్వ, కుంబం ముత్తయ్య, మిరిదొడ్డి శంకరయ్య, ఎల్కపల్లి మల్లయ్య, పల్లె తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎలగందుల ప్రసాద్, పసుల వెంకటి, జువ్వాడి మన్మోహన్, ఆనంద్ రెడ్డి, జ్యోతి, విజయలక్ష్మి, తీగల పుష్పలత, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కొక్కరికి ఒక్కో బస్తా... సమృద్ధిగా యూరియా

◆ రైతుల్లో పెరుగుతున్న ఆందోళన ◆ చోద్యం చూస్తున్న అధికారులు

◆ నాయకుల తేనె పలుకులు ◆ పెరుగుదల ఆగితే నష్టపోతాం అంటున్న అన్నదాతలు

◆ యూరియా కొరత పై ది క్రైమ్ న్యూస్ అందిస్తున్న స్పెషల్ స్టోరీ... నాయకుల, అధికారుల కోసం ప్రత్యేకం....



**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** గ్రామాల్లో తుపాకీ రాముడు వేషంతో తనకేం తక్కువ లేదంటూ బడాయి మాటలతో ప్రజలందరినీ నవ్విస్తూ ఉంటారు. తొంట చేయి, వంకర కాలు, నడ్డి ముక్కు, ఎత్తు పళ్ళు, మెంటకన్ను గల అందాల మేనమామ కూతురుతో తన పెండ్లి అంగరంగ వైభవంగా జరిగిందంటూ... దేశ విదేశాలకు చెందిన పెద్దపెద్ద నాయకులు, ప్రముఖులు ఎందరో వచ్చారంటూ.. పెండ్లి ఏర్పాట్లను చూసి బొచ్చె ( చాతి ) గుద్దుకున్నరంటూ... వాళ్లందరి కోసం టన్నులకొద్దీ బియ్యాన్ని చెరువులో పోసి తూము కింద మంట పెట్టి వండించానంటూ... ఒక్కొక్కరికి ఒక్కొక్క మెతుకు.... పొట్ట పగిలేలా వడ్డించడంతో... వారెవ్వా తుపాకీ రాముడంటూ కడుపునిండా తిని లేవలేకపోయారని చెప్పి నవ్విస్తూ ఉంటారు. ఇప్పుడు అచ్చం ఇలాగే ఉంది యూరియా కొరతపై కొందరు నాయకులు, అధికారులు మాట్లాడుతున్న తీరు. సమ్మక్క-సారక్క, వేములవాడ రాజన్న, బద్ది పోచమ్మ పలారముల్లో.... అంటూ వాడ వాడంతా దద్దరిల్లేలా కేకలు పెట్టి... తీరా చెయ్యి చాపిన వాళ్లకు అరచేతిలో చిన్న కొబ్బరి వక్క చిటికెడంత బెల్లం ముక్క పెడితే కండ్లకు అద్దుకొని నోట్లో వేసుకున్నట్టుంది యూరియా కోసం పడిగాపులు కాస్తున్న అన్నదాతల పరిస్థితి. రైతులకు సరిపడా యూరియాను సమృద్ధిగా సరఫరా చేస్తున్నాం అంటూ అధికారులు ఒకవైపు, రైతు సంక్షేమమే మా ధ్యేయం, రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే మా లక్ష్యం అంటూ ఊదరగొడుతున్న నాయకుల మాటలు మరోవైపు తుపాకీ రాముడినే గుర్తు చేస్తున్నాయి. పొద్దంతా పడిగాపులు కాసినా బస్తా దొరుకుతుందన్న గ్యారంటీ లేదు. ప్రస్తుతం పంటలు రెండు నెలల వయసులో ఉండడంతో పెరుగుదలకు యూరియా వాడకం తప్పనిసరి. అది మాత్రమే దొరకకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని ఒక వ్యవసాయ అధికారిని ఈ విషయంపై ది క్రైమ్ న్యూస్ వివరణ కోరితే తలా తోక లేని సమాధానం దొరికింది. దేశంలో యూరియా ఉత్పత్తి ఎలా జరుగుతున్నది, కర్మాగారాల్లో రోజుకు ఎన్ని టన్నుల యూరియా తయారవుతున్నది, రైతులు ఒక ఎకరానికి ఎన్ని యూరియా బస్తాలను వాడుకోవాలి, ఎప్పుడెప్పుడు వాడుకోవాలి అనే మినిమం నాలెడ్జ్ రైతులకు ఉండాలట. మరి ఆ అవగాహన కల్పించాల్సిన ఈ అధికారులు ఇన్ని రోజులు ఏడ నిద్రపోయారు? అన్నదే ఇప్పటి ఆవగింజంత ప్రశ్న. తిన్నామా.. పడుకున్నామా... తెల్లారిందా అనే సూత్రం ప్రకారం పని చేసే ఈ అధికారులు ఇప్పుడు నీతి పలుకులు పలకడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఏ ఒక్కరోజు కూడా గ్రామాల్లోకి వెళ్లి రైతులకు యూరియా వాడకం పట్ల వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించలేదన్నది కాదనలేని నిజం. తీరా ఇప్పుడు యూరియా వాడటం వల్ల భూములు దెబ్బతింటాయంటూ, పంట పూర్తి కావడం కోసం కేవలం రెండు బస్తాలు మాత్రమే వాడుకుంటే మంచిదంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారు. వాళ్ల సలహాల్లో నిజం ఉన్నదని అనుకున్నా యూరియాకు బదులు రైతుకు ప్రత్యామ్నాయ మార్గాలను చెప్పని ఈ సలహాలు ఎందుకు అంటున్నారు. మోసం, కపటం, మంచి చెడు తెలియని చిన్న పిల్లలు తినడానికి ఏమైనా కొనివ్వమంటూ మారాం చేస్తే... అవి తింటే కడుపునొప్పి వస్తది, చచ్చిపోతారు అంటూ తల్లిదండ్రులు భయపెట్టిన విధంగానే ఇప్పుడు వీళ్ళ తీరు ఉన్నదంటున్నారు యూరియా దొరకని రైతులు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు

**భూపాలపల్లి, ఆగస్టు -18: (ది క్రైమ్ న్యూస్):** సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, అధికారులు, గౌడ సంఘం నాయకులు పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోపిడి వ్యవస్థకు ఎదురుతిరిగి పోరాడిన గొప్ప యుద్ధ వీరుడని కొనియాడారు. దోపిడి, భూస్వాముల, పెత్తం దారి వ్యవస్థకు ఎదురొడ్డి పోరాడిన ఉద్యమ కారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 17 వ శతాబ్దంలోనే దోపిడి, భూస్వాముల పెత్తం దారి వ్యవస్థకు ఎదురు తిరిగిన గొప్ప బహుజన విప్లవకారుడు అన్నారు. గౌడ కుటుంబంలో పుట్టి వివిధ కులాలకు చెందిన 12 మంది స్నేహితులతో సైన్యాన్ని స్థాపించి 12 వేల మంది సైనికులను తయారు చేసి గోల్కొండ కోటపై యుద్ధం చేసి గోల్కొండ కోటలో జెండా ఎగరేసిన గొప్పవీరుడని అన్నారు. ప్రజలలో సమానత్వం, ధైర్యం, దేశభక్తిని పెంపొందించేలా కృషి చేసిన పాపన్న జీవితాన్ని నేటి ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. నిజాం పాలకులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల అభ్యున్నతికి కృషి చేశారని, అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్థంతి కార్యక్రమాలను అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, గౌడ సంగం జిల్లా అధ్యక్షులు పభాకర్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, గౌడ వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదల పక్షపాతి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

◆ పాలకుర్తి ప్రజల సంక్షేమమే ఝాన్సీ రెడ్డి లక్ష్యం ◆ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

◆ ఘనంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** నిరుపేదల పక్షపాతి ఝాన్సీ రెడ్డి అని, పాలకుర్తి ప్రజల సంక్షేమమే ఝాన్సీ రెడ్డి లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం డివిజన్ కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో రక్తదాన నిర్వహించారు. తొర్రూరు మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పెదగాని కళావతి-సోమయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, గజమాలతో సత్కరించి, మహా అన్నదానం చేశారు.కాంగ్రెస్ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష ల ఆధ్వర్యంలో పార్టీ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేశారు. గుర్తురు గ్రామానికి చెందిన ఎల్లా గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కందాడి అశోక్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, బానోత్ అభిరామ్ ల ఆధ్వర్యంలో ఝాన్సీ రెడ్డిపై రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ఆవిష్కరించారు. పట్టణంలో గుడిసెలు వేసుకున్న పేదలకు బట్టల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల స్ఫూర్తితో నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఝాన్సీ రెడ్డికి ఇచ్చిన మాట మేరకు ప్రజలు తనకు ఘన విజయాన్ని అందించారని, వారి స్ఫూర్తితో పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు.సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. హనుమాన్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలకు సేవ చేసేందుకు హనుమాన్ల రాజేందర్ రెడ్డి , ఝాన్సీ రెడ్డి దంపతులు చేసిన సేవా కార్యక్రమాలు నాందిగా నిలిచాయని, ఆ స్ఫూర్తితోనే రాజకీయాల్లో ముందడుగు వేస్తున్నానని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలకు మా కుటుంబ నిబద్ధత తెలుసునన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తామని, ఎక్కడా విమర్శలకు తావు లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిసిసిపి మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి ఉష, నాయకులు చాపల బాపురెడ్డి, పెదగాని సోమయ్య, డాక్టర్ సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, అచ్చిరెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, సురేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, నల్ల మాస సమ్మయ్య, గజానంద్, సురేందర్ రాజు, దొంగరి రేవతి శంకర్, రాజేష్ యాదవ్, రామ్ రెడ్డి, రవీంద్రాచారి, దేవేందర్ రెడ్డి, జలకం శ్రీనివాస్, జాటోత్ రవి నాయక్, బిక్షం గౌడ్, అలవాల సోమయ్య, హరీష్, వెంకన్న యాదవ్, మహేష్ యాదవ్, సోమిరెడ్డి, వీరన్న, సాగర్, రమేష్, మహిళ నాయకురాలు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.





## ఆదివాసులపై మారణకాండను ఆపివేయాలి

- ఈనెల 24న జరిగే బహిరంగ సభకు తరలిరండి
- ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక



**భూపాలపల్లి, ఆగస్టు -18: (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 24 న అంబేద్కర్ భవన్, హన్మకొండలో ఆదివాసి హక్కులు, కార్పొరేటీకారణ, కగార్ హత్యాకాండ, కాల్పుల విరమణ అంశంపై నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ అధ్యక్షతన బాతాళ రాజన్న భవన్,తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయం నందు కరపత్రం, పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాటంలో భాగంగా భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులు, విద్యార్థులు, మేధావులు మహిళా ప్రజా సంఘాల నాయకులు మరియు అన్ని వర్గాల ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు ఈనెల 24వ తారీకున జరగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు రత్న కిరణ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు గడ్డం లావణ్య, తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు దాసరి రమేష్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు సిలివేరి మనోజ్ తదితరులు పాల్గంటున్నారు.

## దౌర్జన్యానికి, దోపిడీకి వ్యతిరేకంగా గర్జించిన సాహసవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- ఆత్మగౌరవ పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్
- మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి



**రామగిరి, ఆగస్టు 18(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండల గౌడ సంఘం ప్రెసిడెంట్ మల్యాల మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా పార్టీలకు అతీతంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి హాజరైన మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మన తెలంగాణలో స్వాతంత్ర్య ఉద్యమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన వీరులలో ఒకరు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. పాపన్న నిజామ్ ల దౌర్జన్యానికి, దోపిడీకి వ్యతిరేకంగా గర్జించిన సాహసవీరుడు. ఆయన గౌడ్ సంఘానికి చెందిన వారు అయినా, అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడారు. ఆయన లక్ష్యం దోపిడీ, అన్యాయం, జమీందారీ వ్యవస్థను కూల్చి సామాన్య ప్రజలకు న్యాయం చేయడమే,అప్పటి పరిస్థితుల్లో నిజాం సైన్యం, దొరల అణచివేత ఎంత దారుణంగా ఉన్నా, పాపన్న భయపడలేదు. ఆయన సాధారణ ప్రజలను సమీకరించి వీరోచిత పోరాటాలు చేశారు. ఆయన్ను "సర్దార్" అని పిలవడానికి కారణమే ఆయన చూపిన ధైర్యం, నాయకత్వం.మన తెలంగాణ చరిత్రలో ఇలాంటి వీరుల త్యాగాలు, పోరాటాలు ఉన్నందువల్లే మనకు స్వేచ్ఛ వచ్చింది. పాపన్న పేరు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తుంది. మనమందరం వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమలో డివిజన్ సహాయ కార్యదర్శి మల్యాల శ్రీనివాస్ గౌడ్, కల్వచర్ల గౌడ సంఘం ప్రెసిడెంట్ కాట రాజేందర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ముత్యం సతీష్ గౌడ్,మండల కార్యదర్శి పోలంపల్లి మల్లయ్య గౌడ్,గౌడ సంఘం సభ్యులు నాలం రవి గౌడ్, వేగోలపు అరవింద్ గౌడ్, గొట్టముక్కల మల్లేష్,పూరేళ్ళ అనిల్ గౌడ్, బోనగాని శీను, కాట శంకర్ గౌడ్, పడాల శ్రీను, బూరుగు రమేష్, మెడగొని వెంకటేష్, పడాల మొగిలి, వేగోలపు లచ్చన్న, ముత్యం రాజయ్య మరియు వివిధ కుల సంఘాల నాయకులు మాజీ ఎంపిటిసి కొట్టే సందీప్ మొల్మూరి శ్రీనివాస్, కాపరబోయిన భాస్కర్, ఆసం తిరుపతి, జనగాం రవి, శ్రీధర్, సైండ్ల సత్యనారాయణ, జాపత్ శేఖర్, బొంకురి పోశం, సైండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు





**మానకొండూర్,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఆయా గ్రామాల గౌడ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో సంఘ మండలాధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, మల్యాల రాములు గౌడ్ పాపన్న చిత్రాపటానికి పూలమాల వేసి నివాళులర్పించగా చెంజర్లలో నిర్వహించిన వేడుకలకు సంఘ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్న చిత్ర పటానికి పూలమాల వెసి నివాళులర్పించారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు రంగు సంపత్ గౌడ్,కత్తి ప్రభాకర్ గౌడ్, మండల నాయకులు బుర్ర లక్ష్మయ్య గౌడ్,బుర్ర శ్యామ్ గౌడ్, బండి మహేష్ గౌడ్,కత్తి శ్రీనివాస్ గౌడ్, ఆయా గ్రామాల గౌడ సంఘ నాయకులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు యూరియా కేటాయింపులో కేంద్రం విఫలం

**● పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ● రాష్ట్రంలో రెండు లక్షల 69 వేల మెట్రిక్ టన్నుల యూరియా లోటు**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు రెండు లక్షల 69 వేల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఉందని రాష్ట్రానికి యూరియా కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని అసెంబ్లీ సి.ఎల్. పి మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపాతి రెడ్డి లతో కలిసిప్రెస్ మీట్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ నిత్యం రాజకీయాల గురించి మాట్లాడే కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరు బిజెపి కేంద్రమంత్రులు మిగతా బిజెపి ఎంపీలు తెలంగాణ కు యూరియా అందించడంలో పూర్తిగా విఫలం చెందారని, ఇప్పటి వరకు రాష్ట్రంలో రెండు లక్షల 69 వేల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఉందంటే దానికి కారణం కేంద్రం బిజెపి ప్రభుత్వ వివక్షేనని అన్నారు. ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఎనిమిది లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరపర చేయవలసి ఉండగా ఇప్పటివరకు స్వదేశీ యూరియా నాలుగు లక్షల 34 వేల టన్నులు, దిగుమతి యూరియా మూడు లక్షల 96 మెట్రిక్ టన్నులు కాగా స్వదేశీ యూరియాలో 327 వేల మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఈరోజు వరకు సరఫరా అయిందని అన్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ లో 145 పని దినాల్లో కేవలం 78 రోజుల్లో ఉత్పత్తి జరగకపోవడంతోనే రాష్ట్రానికి కావాల్సిన యూరియా ఈరోజు వరకు కూడా సరఫరా కాలేదన్నారు. బయట నుండి రావలసిన యూరియా ఏదైతే ఉన్నాదో యూరియా రావడానికి కేంద్ర ప్రభుత్వం



ఎలాంటి సహకారం రాష్ట్రానికి ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు కాంగ్రెస్ పార్టీ ఎనిమిది మంది ఎంపీలు కేంద్రమంత్రి జేపీ నడ్డాను కలిసి రాష్ట్రంలో యూరియా కొడతా రాబోతుందని మీరు ఇప్పటివరకు దిగుమతి చేయవలసిన యూరియా ఇంకా దిగుమతి చేయలేకపోయారని తక్షణమే దిగుమతి చేయాలని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు మాసాల కిందనే జేపీ నడ్డా గారిని కలిసి విన్నవించిన కూడా కేంద్రం ఇప్పటివరకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ఇక్కడి యూరియాను ఒక పద్ధతి ప్రకారంగా రాష్ట్రంలో ట్రాన్స్పోర్ట్ పెట్టి ఎక్కడ పక్కదారి పట్టకుండా ఏ రైతులకు కూడా ఇబ్బంది లేకుండా చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ ఏదో రకంగా కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# భవిష్యత్తులో కంపెనీ లక్ష్యాలకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికపై అవగాహన

**● ఆర్జీ-త్రీ జి.యం.కార్యాలయంలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం ● రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు హాజరై ఉద్యోగులందరికీ దిశా నిర్దేశం**

**రామగిరి, ఆగస్టు 18(ది క్రైమ్ న్యూస్):-** సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వహించాలని రామగుండం -త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-త్రీ ఏ.పీ.ఏ ఏరియా జి.యం. కార్యాలయ ఉద్యోగులకు సోమవారం నాడు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వహించి సంస్థ స్థితిగతులతో పాటు, ఏరియా ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన కల్పించి, ఉద్యోగులకోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశానికి రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు హాజరై ఉద్యోగులందరికీ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో పని చేసి, పని గంటలను వృధా చేయకుండా విధులు నిర్వహించాలని అన్నారు. జి.యం. కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు ప్రత్యక్షంగా సంబంధం లేకపోయినా పరోక్షంగా సంబంధం ఉంటుందని, గనుల కార్యకలాపాలకు సంబంధించి దిశా నిర్దేశం జి.యం. కార్యాలయంలోని వివిధ విభాగాల ద్వారా జరుగుతుందని, కావున హోదాకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో కూడిన విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను



మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. భవిష్యత్తులో కంపెనీ లక్ష్యాలకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. తదుపరి సంస్థ అభివృద్ధికి సంబంధించి హాజరైన ఉద్యోగుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ఐఈ డిజిఎం కె.చంద్ర శేఖర్, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుదాం

**● దశలవారీగా క్వార్టర్స్ మరమ్మతులు చేపడుతున్నాం ● మరమ్మత్తులు చేపట్టేటప్పుడు కాలనీవాసులు సివిల్ డిపార్టుమెంటుకు సహకరించాలి ● ఆర్.జి-త్రీ జియం.నరేంద్ర సుధాకరరావు**





**రామగిరి, ఆగస్టు 18(ది క్రైమ్ న్యూస్):-** సెంటినరీ కాలనీ నందుగల సింగరేణి క్వార్టర్స్ ను దశలవారీగా మరమ్మతులు చేపడు తున్నామని రామగుండం-త్రీ ఏరియా నరేంద్ర సుధాకరరావు పేర్కొన్నారు. సెంటినరీ కాలనీ నందు గల క్వార్టర్స్ పై కప్పులు, శానిటరీ, డ్రైనేజీలు, డోర్లు, ఇతర సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే మరమ్మతులు చేపడు తున్నామన్నారు. క్వార్టర్స్ వెనుక భాగంలో ఉన్న కాలువలు, నీటి సరఫరా, శానిటరీ లైన్ల పై అనుమతిలేని అక్రమ కట్టడాల వల్ల డ్రైనేజీ, శానిటరీ, త్రాగునీటి వ్యవస్థలు విచ్ఛిన్నమయ్యాయని, వాటిని శుభ్రం చేయుట, మరమ్మత్తులను చేయుటలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అలాగే ఇంటి ముందు కాలువలు మూసివేసి, ఫ్లోరింగ్ చేయడం వల్ల కూడా కాలువలు శుభ్రం చేయడంలో ఇబ్బందులు ఎదురవుతు న్నాయన్నారు. కార్మికులు, కార్మిక సంఘ నాయకులు అనుమతిలేని కట్టడాలను స్వచ్ఛందంగా తొలగిస్తే మరమ్మత్తులను త్వరితగతిన చేపడతామన్నారు. ఏస్టీ-టు క్వార్టర్స్ ఇంటి పైకప్పుల డిజైన్, వాటర్ ట్యాంకుల భారాన్ని తీసుకోలేవు. పైకప్పు పై వాటర్ ట్యాంకులు పెట్టడం వల్ల వాటి పొంగిపొర్లిన (ఓవరఫ్లో) నీటి వల్ల ఇటీవల ఒక క్వార్టర్లో సన్ షేడ్ (సుంషాదే) కూలిందని తెలిపారు. పరిస్థితి విషమించకముందే సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే మరమ్మత్తులు చేపడతామన్నారు. మరుగుదొడ్లలో డైపర్స్, శానిటరీ ప్యాడ్స్, పాలతీన్ కవర్లు వేయడం వల్ల శానిటరీ వ్యవస్థ లో ఆటంకాలు ఏర్పడు తున్నాయన్నారు. ఇంటిలోని చెత్తను ఇంటి వెనుకభాగంలో పడవేయడం వల్ల పందుల బెడద ఉత్పన్నమవుతుందన్నారు. చెత్తను ఇంటి వెనుకభాగంలో పడవేయకుండా చెత్త డబ్బా లో సేకరించి, ఇంటి ముందుకు వచ్చే సివిక్ రిక్షా లో వేయాలని సూచించారు. త్రాగునీటి సరఫరా విషయంలో చేపట్టిన చర్యల వల్ల



గతం తో పోలిస్తే ఇప్పుడు పరిస్థితి మెరుగ్గా ఉందని, నీటి సరఫరాలో అంతరాయం లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతున్నామన్నారు. నిర్మాణాత్మక సమావేశాలలో యూనియన్ ప్రతినిధుల అభ్యర్థన మేరకు, కొన్ని క్వార్టర్లకు కలర్స్ వేసే పనులు చేపట్టామని, మరికొన్ని క్వార్టర్స్ కు టెండర్ ప్రక్రియ జరుగుతోందని, త్వరలోనే మిగతా వాటికి కూడా దశల వారీగా కలర్స్ వేయించడం జరుగుతుందని తెలిపారు. మరమ్మత్తులు చేపట్టేటప్పుడు కాలనీవాసులు సివిల్ డిపార్టుమెంటు కు సహకరించగలరని కోరారు. మన పరిసరాలను, మన కాలనీ ను పరిశుభ్రంగా ఉంచడానికి, సెంటినరీ కాలనీ ను సింగరేణిలో ఆదర్శ కాలనీ గా తీర్చిదిద్దడం కొరకు ప్రతిఒక్కరు తోడ్పాటునివ్వాలని ఆకాంక్షించారు.

# సింగరేణి అధికారులకు పిఆర్పి వెంటనే చెల్లించాలి

**- ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్**



**రామగిరి, ఆగస్టు 18(ది క్రైమ్ న్యూస్):-** సింగరేణి అధికారులకు పెండింగ్లో ఉన్న పిఆర్పి బకాయిలను వెంటనే చెల్లించాలినీ ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ అన్నారు. పి అర్ పి ఆలస్యం వలన సింగరేణి వ్యాప్తంగా ఉన్న 2400 మంది అధికారులలో నిరాశక్యత ఏర్పడి అది ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు బొగ్గు రవాణాపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉన్నది. సింగరేణి పురోభివృద్ధిలో ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముందేన్నడు లేని విధంగా అత్యధిక ఉత్పత్తితో పాటు అత్యధిక రవాణాను అత్యధిక లాభాలను సింగరేణి సంస్థ సాధించడంలో కార్మికుల శ్రమతోపాటు అధికారుల కృషి కూడా ఎంతో ఉన్నది. వారిని కూడా అన్ని రకాలుగా ప్రోత్సహించాల్సిన అవసరం ఇటు యజమాన్యం పైన అటు ప్రభుత్వం పైన కూడా ఉన్నది. అధికారుల పీఆర్పీ బకాయిల చెల్లింపుకై ఈ నెల10వ తారీఖున హైదరాబాదులో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. వారు కూడా ఎంతో సానుకూలత వ్యక్తం చేశారు. అందువలన అధికారుల పిఆర్పి బకాయలు త్వరలోనే విడుదలై అవకాశం ఉన్నదని విశ్వసిస్తున్నాం. గతంలో కూడా వారితోపాటు ఇతరుల మంత్రుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. కావున ప్రభుత్వం, యజమాన్యం గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పి అర్ పి తో పాటుగా పాత బకాయిలను కూడా వెంటనే చెల్లించేలా ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఎస్సారెస్పీ భూమి ఆక్రమించినందుకు కేసు నమోదు

**ధర్మారం ఆగస్టు 18 (ది క్రైమ్ న్యూస్ ):** భూమి ఆక్రమించి అధికారులను బెదిరించినందుకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు పంపిన పోలీసులు పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో గల ఎస్సారెస్పీ యొక్క భూమిని అక్రమంగా దొంగ పత్రాలు సృష్టించి కొనుగోలు చేసి, మరియు ఇట్టి భూమి వద్దకు సంబంధిత అధికారులు వెళ్లగా భయభ్రాంతులకు గురిచేసి భూమీ వద్దకు వస్తే చంపివేస్తాం అని బెదిరించగా విషయంపై 2025 - 4-23 గురువారం రోజున స్థానిక ధర్మారం పోలీస్ స్టేషన్ లో అధికారులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. ఈ రోజు సోమవారం కేసుపై విచారణ జరిపి యంసాని మహేష్ ఇతని కొడుకులు అయిన యాంసాని మధు మరియు మనోజ్ లను ముగ్గురిని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ భూములకు తప్పుడు పత్రాలు సృష్టించడం గాని, ప్రజలను మోసం చేసి అమ్మడం కొనడం గానీ చేసినట్లు అయితే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని ఎస్సై తెలిపారు.

# తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు**





**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తొలి బహుజన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని మహబూబాబాద్ జిల్లా గోపా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్375 జయంతి ఉత్సవాలు తొర్రూరు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చుని నిరూపించిన సామాన్యుడు గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు కుల మత జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏండ్ల క్రిందనే కృషిచేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్ జీఎస్పీఎస్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ గౌడ్ కె ఎస్ పి ఎస్ గౌరవ అధ్యక్షులు చామకూరి ఐలయ్య గౌడ్ అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ కుమార్ గౌడ్ ఎస్ఎస్పిజి అధ్యక్షులు చీకటి అశోక్ గౌడ్ కంట మహేశ్వర సంఘంలో గౌరవాధ్యక్షులు చీకటి రమేష్ గౌడ్ అధ్యక్షులు నిమ్మల శేఖర్ ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్ గౌడ యువజన సంఘం అధ్యక్షులు బొమ్మెర వినోద్ గౌడ్ కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, టౌన్ యువజన అధ్యక్షుడు బొమ్మ గాని మనోజ్ గౌడ్, తొర్రూరు పట్టణంలోని నాలుగు సంఘాల గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుకు స్పందన రెండు గంటలలో బ్యాటరీ వీల్ చైర్ పంపిణీ

**- దివ్యాంగురాలకి ఎలక్ట్రికల్ బ్యాటరీ వీల్ చైర్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన తిరుపతమ్మ అనే దివ్యంగురాలకి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం బ్యాటరీ వీల్ చైర్ పంపిణీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో కాళ్లు, చేతులు, నడుము పనిచేయడం లేదని, తనకు ఎలక్ట్రిక్ బ్యాటరీ వాహనం కావాలని కోరగా, స్పందించిన జిల్లా కలెక్టర్ సంక్షేమ అధికారి వేణుగోపాల్ కి ఆదేశాలు జారీ చేసి లక్ష 20 వేల రూపాయల విలువ కలిగిన ఎలక్ట్రికల్ బ్యాటరీ వీల్ చైర్ ను తెప్పించి దివ్యాంగురాలికి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎఫ్.ఆర్.ఓ స్వర్ణలత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# పెద్దంపేటలో ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభ

**- నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావాసం, పునఉపాధి కల్పనపై ప్రజాభిప్రాయ సేకరణ**

**- ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభ లో మంథనిఆర్డీవో సురేష్**



**రామగిరి, ఆగస్టు 18(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం సింగరేణి ప్రభావిత గ్రామమైన పెద్దంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభ మంథనిఆర్డీవో సురేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఎకరా 12 గుంటలు ( 1.12 ) భూమిలో 52 ఇండ్ల సంబంధించి నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావాసం, పునఉపాధి కల్పనపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ చింతపట్ల నాగరాజు మాట్లాడుతూ 52 కుటుంబాల సంబంధించి ఆర్ అండ్ ఆర్ పునరావసం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో గల సెంటనరీ కాలనీ వకీల్ పల్లె ఫ్లాట్స్ లోకి లేక జేఎన్టీయూ కాలేజీ వద్ద గల భూమిని కేటాయించాలని, లేక కమాన్పూర్ మండలం పెంచికల్పేటలో,గ్రామ వనదేవతలను తరలించిన పక్కన గల భూమిలో కేటాయించాలని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ పూర్తి అయ్యేవరకు గ్రామానికి సంబంధించి ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే పథకాలు గాని వివిధ పథకాలు అందే విధంగా చూడాలని, అలాగే ఉపాధి కల్పించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుమన్ ఎంపీడీవో భద్రి శైలజ రాణి, ఆర్ ఐ రవిశంకర్, సింగరేణి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాపన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలి: నల్లగొండ తిరుపతి గౌడ్



**తిమ్మాపూర్, ఆగస్టు 18,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మానేరు బ్రిడ్జి వద్ద గల పాపన్న విగ్రహానికి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు నలగొండ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ.....బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన పాపన్న బహుజన ధీరత్వానికి ప్రతీక అని కొనియాడారు. పీడిత జనుల కోసం తన సర్వస్వాన్ని దారబోసి ఆనాటి సమాజంలోని దుష్ట పరిపాలన, వెట్టి చాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన మొదటి తెలంగాణ బహుజన వీరుడు పాపన్న బహుజనులకు రాజ్యాధికారం కావాలంటూ రాజకీయ చైతన్యాన్ని పరిచయం చేశాడన్నారు.నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి,సామాజిక, రాజకీయ సమానత కోసం కృషి చేసిన సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలని తిరుపతి గౌడ్ కోరారు.కార్యక్రమంలో తిమ్మాపూర్ మండలాధ్యక్షుడు రాగుల శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ గోపగోని నవీన్ గౌడ్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, బుర్ర శ్రీధర్ గౌడ్, దూలం వీరస్వామి గౌడ్, బండి మల్లేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**మానకొండూర్, ఆగస్టు 18,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పోచంపల్లి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుండి ఇంటర్ వరకు మిగిలిన ఖాళీ సీట్లను భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పద్మశ్రీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6తరగతి-36, 7 తరగతి- 12, 8 తరగతిలో-5, 9వతరగతి- 7,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీ- 08, సీ.ఈ.సి-15, ఎం.ఈ.సి- 40 సీట్లు ఖాళీ ఉన్నట్లు తెలిపి ఆసక్తి గల విద్యార్థులు ఆధార్ కార్డు, సంభందిత ధృవపత్రాలతో పాఠశాల పనిదినాల్లో నేరుగా సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.పాఠశాలలో విశాల క్రీడా మైదానం,అనుభవం కలిగిన అధ్యాపకులచే డిజిటల్ పద్ధతుల ద్వారా విద్యా బోధనతో పాటు అన్ని రకాల సౌకర్యాలున్నాయని ప్రిన్సిపాల్ పద్మశ్రీ ప్రకటనలో తెలిపారు.

# చెరువుల్లో చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

**- కూనబోయిన రఘు ముదిరాజ్**



**ఇల్లంతకుంట, ఆగస్టు 18,(ది క్రైమ్ న్యూస్):** చెరువుల్లో చేప పిల్లలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల మత్స్యకార సొసైటీ సభ్యులు కూనబోయిన రఘు ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజులు, బెస్త మత్స్య కార్మికులకు ఉపాధి కోసం ఏటా 100 కోట్ల చాప పిల్లలను పంపిణీ చేసిందని,నేడు వర్షాలతో చెరువులు, కుంటలు నిండినా చేప పిల్లల పంపిణీ చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చొరవ చూపడం లేదని ఆరోపించారు. మత్స్యకార్మికుల ఉపాధిని దృష్టిలో పెట్టుకుని జిల్లా పరిధిలోని 440 చెరువులకు 48 సొసైటీ సంఘాలు, ఎగువ మానేరు, మధ్య మానేరు, అన్నపూర్ణ ప్రాజెక్టులతో పాటు అన్ని చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నట్లు కూనబోయిన రఘు ప్రకటనలో తెలిపారు.

# యూరియా కొరత బీజేపీ పాపమే

**◆ తెలంగాణ బీజేపీ ఎంపీలు యూరియా కొరత పై ఎందుకు మాట్లాడడం లేదు**

**◆ ఎరువుల కొరతపై లోక్‌సభలో ఎంపి వాయిదా తీర్మానం ◆ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత బీజేపీ పాపమేనని పెద్దపల్లి గడ్డం వంశీ కృష్ణ ఆరోపించారు. తెలంగాణలో నెలకొన్న తీవ్ర ఎరువుల కొరతపై సోమవారం పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ లోక్‌సభలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు. యూరియా కొరతను నివారించి సరిపడా ఎరువులు రాష్ట్రానికి కేటాయించాలని ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్లు రవితో కలిసి పార్లమెంట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సమస్యపై తక్షణమే చర్చ జరపాలని ఆయన స్పీకర్‌ను కోరారు. ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు కేటాయించిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులలో కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి చేరాయని ఎంపీ వివరించారు. దీని వల్ల 5.30 లక్షల మెట్రిక్ టన్నుల భారీ కొరత ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిస్థితులపై ఆధారపడటం ప్రమాదకరమని హెచ్చరిస్తూ, భారతదేశం ఇప్పటికీ యూరియాలో 20 శాతం, డీఏపీలో 60 శాతం, ఎంఓపీలో 100 శాతం దిగుమతులపై ఆధారపడుతోందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో 50 శాతం ఉన్న బీజేపీ ఎంపీలు పార్లమెంటులో ఎందుకు యూరియా కొరతపై మాట్లాడడం లేదని ప్రశ్నించారు. బీజేపీకి తెలంగాణ రైతుల పట్ల ప్రేమ లేదని ఆరోపించారు. న్యాయంగా తెలంగాణకు రావాల్సిన ఎరువులను వెంటనే సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులను బీజేపీ పాలిత రాష్ట్రాలకు అక్రమంగా దారి మళ్లిస్తున్నారని




విమర్శించారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఎరువుల విషయంలో స్వయం సమృద్ధిని సాధించడానికి ఒక స్పష్టమైన ప్రణాళికను రూపొందించాలని ఎంపీ వంశీకృష్ణ కోరారు.

## బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**తిమ్మాపూర్, ఆగస్టు 18,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూరులో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మానకొండూర్ మండలాధ్యక్షుడు ముక్కెర సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి హాజరై మానేరు బ్రిడ్జి వద్ద గల పాపన్న గౌడ్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బొల్లం లింగమూర్తి మాట్లాడుతూ....17వ శతాబ్దంలో వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవం, ప్రజల హక్కుల సాధన కోసం మొఘలుల పాలనకు వ్యతిరేకంగా సర్వాయి పాపన్న చేసిన పోరాటాలు అద్భుతమైనవని కొనియాడారు.జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్లో జన్మించి చిన్నతనం నుండే పాలకుల అన్యాయాలను గమనిస్తున్న పాపన్న సైనికులను కూడగట్టుకుని గోల్కొండ కోట సమీపాన ఉన్న షాపూర్ కోటను స్వాధీనం చేసుకుని స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించారన్నారు. నిజాం పాలనపై తిరుగుబాటుతో ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించి అణగారిన ప్రజల కోసం పాపన్న చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తి ఆదర్శనీయంగా పేర్కొంటూ పాపన్న ఆశయాలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకునేలా జయంతి వేడుకలు జరుపుకుంటూ పాపన్న చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో పల్లె నారాయణ గౌడ్, వెంకటేశ్వర్లు, ఉల్లెంగుల ఓదెలు, గుగ్గిళ్ళ మహేష్, గుంజపడుగు ఎస్.కె, కొండవేని తిరుపతి బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యాంత్రల పంపిణీ

**- ఆసక్తి గల వారు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారిను సంప్రదించాలి- జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025 లో భాగంగా సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాల పంపిణీ కు శ్రీకారం చుట్టిందని జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద స్ప్రేయర్స్ (హ్యాండ్, బ్యాటరీ పవర్) , రోటావేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, కల్టివేటర్స్, బండ్ ఫార్మర్స్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్స్, గడ్డి కట్టలు కట్టె మెషిన్స్ మొదలైనవి 50 శాతం రైతుపై పంపిణీ చేసేందుకు నిర్ణయించామని అన్నారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద లబ్ది కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆపరేటర్లు పేర్కొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా చర్లపల్లి



**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన చర్లపల్లి సురేష్ గౌడ్ ను తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం( రిజిస్టర్డ్ నంబర్ 108/10) రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా నియమించింది. ఈ మేరకు ఆదివారం రోజున రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ మరియు మహిళా అధ్యక్షురాలు భీమగాని సౌజన్య లు సురేష్ గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాధికారానికి దూరం అవుతున్న బీసీలను చైతన్య పరచడానికి, ఒకనాడు నీళ్లు నిధులు నియామకాల దోపిడీపై ప్రజల్లో ఏవిధంగానైతే అవగాహన తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో నేడు కూడా అదే మార్గాన్ని అనుసరించి బీసీలకు జరుగుతున్న అన్యాయాల్ని, అధికారానికి దూరం అవుతున్న తీరును వివరిస్తూ విస్తృతంగా సభలు సమావేశాలు నిర్వహించి బీసీ సామాజిక వర్గాలలో అవగాహన కల్పించడానికి తాను శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. 2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలు తమ సత్తా చాటే విధంగా ఏకం కావాలన్నారు.రాష్ట్ర జనరల్ సెక్రటరీగా తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, ఆగస్ట్ 18(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వ ర్యంలో సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్య క్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్య క్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ శ్రేణులు బిరుదు కృష్ణ,మహమ్మద్ రఫీక్, రజక శ్రేణులు నిట్టూరి శ్రీనివాస్, రాజేశం హాజరై, పాపన్న చిత్రపటానికి గౌడ సంఘ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పాపన్న జయంతి అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు అంతటి లచ్చయ్య గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కేక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, అంతటి సాగర్ గౌడ్, బాలసాని కరుణాకర్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, అనపురం శ్రీనివాస్ గౌడ్, మంద శివ గౌడ్, కొయ్యడ వెంకటేష్ గౌడ్, అంతటి శ్రీనివాస్ గౌడ్, వీరయ్య గౌడ్, పంతంగి శ్రీనివాస్ గౌడ్, పొన్న మధుకర్ గౌడ్, రమేష్ గౌడ్, తో పాటు గౌడ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముత్తారంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**ముత్తారం.ఆగష్టు.18.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తాలో గౌడ సంఘం సభ్యులు సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.చిత్రపటానికి పూలమాలవేసి,కేక్ కోసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలని,వీరోచిత పోరాటానికి,సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని అన్నారు.గోల్కొండ కోట నుంచి ఈ ప్రాంతాన్ని ఆయన పాలించారని,ప్రతి వర్గాన్ని తన పాలనలో కలుపుకొని వెళ్లారని అన్నారు. ఔరంగ జేబు ప్రపంచంలో మంచి కీర్తి సంపాదిస్తున్న సమయంలో ఒక సామాన్య వ్యక్తి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకొని పరిపాలన చేసే స్థాయికి పాపన్న గౌడ్ ఎదిగారని అన్నారు.ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్,చంద్రమౌళి గౌడ్, స్వామి గౌడ్, సుధాకర్ గౌడ్, రాజు గౌడ్, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గాయంతో ఇషాన్ కిషన్ ఔట్ దేశవాళీ హీరోకు కెప్టెన్సీ



ఏడాది కాలంగా జట్టుకు దూరమైన ఇషాన్ కిషన్ ఆసియా కప్ ( 2025) ముందే గాయపడ్డాడు. దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టి.. పునరాగమనం చేస్తాడనుకుంటే.. దులీఫ్ ట్రోఫీనుంచి అనూహ్యంగా దూరమయ్యాడు. ఈస్ట్ జోన్ సారథిగా ఎంపికైన ఈ చిచ్చరపిడుగు మెగా టోర్నీలో ఆడడం లేదని ధ్రువీకరించిన ఒడిశా క్రికెట్ సంఘం అతడి స్థానంలో మరో ఆటగాడిని తీసుకుంది. ఇషాన్ బదులు 27 ఏళ్ల ఆశీర్వాద్ స్వెయిన్‌ను స్క్వాడ్‌లోకి రాగా.. వైస్ కెప్టెన్‌గా ఉన్న అభిమన్యు ఈశ్వరన్ జట్టును నడిపిస్తాడని ఈస్ట్ జోన్ సెలెక్టర్లు తెలిపారు.'ఇషాన్ కిషన్ గాయంతో దులీప్ ట్రోఫీకి దూరమయ్యాడు. అతడి స్థానంలో ఒడిశా వికెట్ కీపర్, బ్యాటర్ ఆశీర్వాద్ స్వెయిన్ ఈస్ట్ జోన్ స్క్వాడ్‌లోకి తీసుకున్నాం. సందీప్ పట్నాయక్‌కు అతడు బ్యాకప్‌గా ఉంటాడు. యువకెరటం స్వస్తిక్ సమాల్‌ను స్టాండ్ బైగా ఎంపిక చేశాం' అని ఒడిశా క్రికెట్ సంఘం సోమవారం ఎక్స్ వేదికగా వెల్లడించింది. దులీప్ ట్రోఫీలో ఆగస్టు 28న నార్త్ జోన్‌తో ఈస్ట్ జోన్ తలపడనుంది. ఐపీఎల్ 18వ సీజన్‌లో సెంచరీతో మెరిసిన ఇషాన్ జాతీయ జట్టులో చోటు కోసం నిరీక్షిస్తున్నాడు. అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ మాంచెస్టర్ టెస్టులో పంత్ గాయపడిన తర్వాత అతడికి పిలుపు వస్తుందని ఊహించారంతా. కానీ, ఇషాన్ మాత్రం అయిష్టం చూపించడంతో తమిళనాడుకు చెందిన ఎన్ జగదీశన్‌ను ఎంపిక చేశారు సెలెక్టర్లు. ఈస్ట్ జోన్ స్క్వాడ్ : అభిమన్యు ఈశ్వరన్(కెప్టెన్), సందీప్ పట్నాయక్, విరాట్ సింగ్, దినేశ్ దాస్, శ్రీదామ్ పాల్, శరన్‌దీప్ సింగ్, కుమార్ కుషగ్ర, రియాన్ పరాగ్, ఉత్కర్ష్ సింగ్, మనీషి, సూరజ్ సింధు జైస్వాల్, ముకేశ్ కుమార్, మహ్మద్ షమీ, ఆశీర్వాద్ స్వెయిన్. స్టాండ్ బై ప్లేయర్లు : ముఖ్తర్ హుస్సేన్, వైభవ్ సూర్యవంశీ, స్వస్తిక్ సమాల్, సుదీప్ కుమార్, రాహుల్ సింగ్.

## ఫ్లాట్ రెడ్యూసింగ్ బ్యాలెన్స్ రేట్ గృహ రుణగ్రహీతలకు ఏది ఉత్తమం




గృహ రుణం తీసుకునేటప్పుడు రుణగ్రహీ తలు వడ్డీరేట్లపై వివేకంతో నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే లక్షల రూపాయల్లో నష్టపోవాల్సి ఉంటుంది. ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్, రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్ గురించి మీకు తెలుసా? వాటి మధ్య తేడాలు? ఏది లాభమో పరిశీలిస్తే..ఫ్లాట్ రేట్ అంటేరుణంపై ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్ అంటే.. మీరు తీసుకున్న మొత్తం రుణంపై ఎంచుకున్న కాలపరిమితి అంతా వడ్డీరేటు ఒకేలా ఉంటుంది. ఏ రకంగానూ ఇందులో మార్పుండదు. ఫలితంగా మీ నెలవారీ ఈఎంఐలు రుణం ఆరంభంలో ఎలా ఉంటాయో.. రుణం ఆఖర్లో కూడా అలాగే ఉంటాయి. ఇందులో వడ్డీని రుణగ్రహీతలు అధికంగా చేయాల్సి వస్తుంది. రుణంపై ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్‌తో ఈఎంఐ ఎంత? ఉంటుంది అన్నది ఆన్‌లైన్‌లో లభించే క్యాలిక్యులేటర్‌లోనూ చూసుకోవచ్చు. రెడ్యూసింగ్ బ్యాలెన్స్ రేట్ అంటే తీసుకున్న రుణంలో నెలనెలా చెల్లించగా మిగిలిన అసలు రుణ మొత్తాల ఆధారంగానే వడ్డీని ఈ రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్ విధానంలో లెక్కిస్తారు. అంటే ప్రతీ నెలా వడ్డీ మొత్తాలు తగ్గుతూపోతాయన్నమాట. ఒకవేళ బ్యాంక్ తమ వడ్డీరేట్లకు కోత పెడితే మీ ఈఎంఐలు సైతం తగ్గుతాయి. మహేశ్ వేర్వేరుగా రూ.15లేదా కాలప రిమితి తగ్గుతుంది. దీనివల్ల రుణగ్రహీతపై చాలాచాలా వడ్డీభారం దిగొస్తుంది. ఆన్‌లైన్‌లో లభించే క్యాలిక్యులేటర్ ద్వారా పరిశీలించవచ్చు. ఉదాహరణ..సురేశ్, మహేశ్ వేర్వేరుగా రూ.15 లక్షల గృహ రుణాన్ని 8.5 శాతం వార్షిక వడ్డీరేటుకు 25 ఏండ్ల కాలపరిమితితో తీసుకున్నారు. అయితే సురేశ్ రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్‌ను ఎంచుకున్నాడు. కానీ మహేశ్ ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్‌తో తీసుకున్నాడు. దీంతో సురేశ్ ఈఎంఐ రూ.12,078గా, రుణంపై చెల్లించే వడ్డీ రూ.21,23,522గా ఉన్నాయి. మొత్తం 25 ఏండ్లలో రూ.36,23,522 చెల్లించాల్సి వస్తున్నది. అయితే మహేశ్ ఈఎంఐ రూ.15,625గా, వడ్డీ రూ.31,87,500గా ఉన్నాయి. మొత్తం 25 ఏండ్లలో రూ.46,87,500 చెల్లించాల్సి వస్తున్నది. దీంతో రెడ్యూసింగ్ బ్యాలెన్స్ రేట్‌ను ఎంచుకోవడం వల్ల సురేశ్‌కు ఇంటి రుణంపై రూ.10,63,978 మేర వడ్డీ భారం తగ్గినట్టవుతున్నది.

## కుర్రాళ్లు రాణిస్తున్నారు ఆసియా కప్‌లో బుమ్రాను ఆడించడం రిస్కే



ఆసియా కప్ స్క్వాడ్ ఎంపిక కోసం సెలక్టర్లు మంగళవారం ముంబైలో సమావేశం కానున్నారు. నేను అందుబాటులో ఉంటానని చెప్పడంతో జస్ప్రీత్ బుమ్రాస్క్వాడ్‌లో ఉండడం దాదాపు ఖాయమనిపిస్తోంది. బౌలింగ్ యూనిట్‌కు పెద్దన్నలా వ్యవహరించే బుమ్రా టీమ్‌లో ఉంటే ఆ ధైర్యమే వేరు. కానీ, వర్క్‌లోడ్ కారణంగా కొంత కాలంగా కొన్ని మ్యాచ్‌లే ఆడుతున్న ఈ యార్కర్ కింగ్ ఆసియా కప్‌లో గాయపడితే పరిస్థితి ఏంటీ?.. మరికొన్ని రోజులు అతడు జట్టుకు దూరం అవుతాడు కదా? అని పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భారత్‌కు బుమ్రా చాలా కీలకం. త్వరలో స్వదేశంలో వెస్టిండీస్ దక్షిణాఫ్రికా తో జరిగే సిరీస్‌లకు అతడు ఫిట్‌గా, ఫామ్‌తో ఉండడం చాలా ముఖ్యం. అందుకనే ఆసియా కప్‌లో బుమ్రాను ఆడించడం రిస్క్ అంటున్నారు విశ్లేషకులు. ఎందుకంటే.. నిరుడు పొట్టి వరల్డ్ కప్ ఛాంపియన్లుగా నిలిచిన భారత్.. బుమ్రా గైర్హాజరీలోనే 20 మ్యాచ్‌లు ఆడింది. అందులో ఏకంగా 17 విజయాలతో అదరగొట్టింది. పొట్టి ఫార్మాట్ జట్టులో బుమ్రా లేకున్న భారత బౌలింగ్ పస తగ్గలేదు. యువ పేసర్లు అర్ష్‌దీప్ సింగ్ , అవేశ్ ఖాన్, హర్షిత్ రానా అద్భుతంగా బౌలింగ్ చేసి జట్టుకు విజయాలు కట్టబెట్టారు. ఐపీఎల్ 18వ సీజన్లో ఇంగ్లండ్ పర్యటనలో మూడఅత్యధిక వికెట్లతో పర్పుల్ క్యాప్ అందుకున్న ప్రసిధ్ కృష్ణ కూడా నిలకడగా రాణిస్తున్నాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యా ఉండనే ఉన్నాడు. అందుకే.. బుమ్రా లేకున్నా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గడ్డపై టీమిండియా చెలరేగుతుందని అభిప్రాయపడుతున్నారు. ఇంగ్లండ్ పర్యటనలో మూడే టెస్టులు ఆడిన బుమ్రా ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు. అక్టోబర్ %-% నవంబర్‌లో భారత జట్టు సొంతగడ్డపై వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఆడనుంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉన్న టీమిండియాకు ఈ రెండు సిరీస్‌లో విజయం సాధిస్తే టాప్‌లోకి దూసుకెళ్లే అవకాశముంది. సో.. కచ్చితంగా బుమ్రా ఆడితే శుభ్‌మన్ గిల్ సేన ప్రత్యర్థుల భరతం పట్టడం ఖాయం. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా ఆసియా కప్ ప్రారంభం కానుంది.

## స్టాక్ మార్కెట్‌లో గర్జన 1095 పాయింట్లు ఎగబాకిన సెన్సెక్స్, కారణాలివే



(ఆగస్టు 18న) భారత స్టాక్ మార్కెట్ ఉత్సాహంగా దూసుకెళ్తుంది. సెన్సెక్స్, నిఫ్టీ రెండూ భారీ లాభాలతో కొనసాగుతున్నాయి. రష్యా నుంచి ఆయిల్ సరఫరా ఆందోళనలు తగ్గడం, అలాగే న్యూ ఢిల్లీలో ప్రతిపాదిత జీఎస్టీ సంస్కరణలపై ఆశావాదం ఈ ర్యాలీకి ఊపునిచ్చాయి. దీంతో ఈ ఉదయం మార్కెట్ ఓపెన్ అయిన కాసేపటికే సెన్సెక్స్ 304 పాయింట్లు (0.38%) ఎగసి 80,565 వద్ద, నిఫ్టీ 50 రాకెట్‌లా 132 పాయింట్లు (0.54%) పెరిగి 24,619 ఇంకా పాజిటివ్ దిశగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే ఉదయం 9.38 గంటల నాటికి సెన్సెక్స్ 1095 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 355, బ్యాంక్ నిఫ్టీ 711, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 ఇండెక్స్ 630 పాయింట్లు లాభపడ్డాయి. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే లక్షల కోట్ల రూపాయలను దక్కించుకున్నారు. సెక్టార్లలో హవాసెక్టోరియల్ ఇండెక్స్‌ల విషయానికొస్తే, ఫార్మా, హెల్త్‌కేర్ సెక్టార్లు మినహా మిగతా అన్ని గ్రీన్ జోన్‌లో ట్రేడ్ అవుతున్నాయి. ఆటో స్టాక్స్ 1.1% లాభంతో దూసుకెళ్లగా, ఫైనాన్షియల్ స్టాక్స్ 0.4% పెరిగాయి. బ్రాడర్ మార్కెట్‌లో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 1.02%, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.85% లాభపడ్డాయి. ఈ లాభాలు చూస్తే చిన్న, మధ్య తరగతి కంపెనీలు కూడా మంచి జోష్‌లో ఉన్నాయని అర్థమవుతోంది. సెన్సెక్స్‌లో లార్సెన్ అండ్ టుబ్రో, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, సన్ ఫార్మా మినహా దాదాపు అన్ని స్టాక్స్ గ్రీన్‌లోనే ట్రేడ్ అవుతున్నాయి. అప్‌గ్రేడ్ గుడ్ న్యూస్భారత ఆర్థిక వ్యవస్థ విషయంలో ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ భారత్‌కు లాంగ్ టర్మ్ సావరిన్ క్రెడిట్ రేటింగ్‌ను - నుంచికి, షార్ట్-టర్మ్ రేటింగ్‌ను %ూ%-3 నుంచి %ూ%-2కి అప్‌గ్రేడ్ చేసింది. దీనిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పందిస్తూ ఈ అప్‌గ్రేడ్ భారత ప్రభుత్వం సమర్థవంతమైన ఆర్థిక విధానాలను ప్రతిబింబిస్తుందని పేర్కొంది. ఆర్థిక నిపుణులు కూడా ఈ రేటింగ్ అప్‌గ్రేడ్‌ను స్వాగతిస్తూ, దీని వెనుక జాగ్రత్తగా రూపొందించిన ఆర్థిక విధానాల ప్రభావం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇన్వెస్టర్లకు అలర్ట్.. మార్కెట్ ట్రెండ్ చూస్తే ఇన్వెస్టర్లకు ఆశావాదం కనిపిస్తోంది. రష్యా-యూఎస్ చర్చలు, జీఎస్టీ సంస్కరణలపై సానుకూల వార్తలు మార్కెట్‌ను బూస్ట్ చేశాయి. కానీ ఫార్మా, హెల్త్‌కేర్ సెక్టార్లు కాస్త వెనుకబడినందున, ఈ సెక్టార్లలో ఇన్వెస్ట్ చేసే వారు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ స్టాక్స్ కూడా మంచి గ్రోత్ చూపిస్తున్నాయి. కాబట్టి రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నవారు వీటిపై ఓ కన్నేయొచ్చు.

## స్వియాటెక్ అలవోకగా చెమటోడ్చి ఫైనల్ చేరిన ఇటలీ కెరటం




వరల్డ్ మూడో సీడ్ ఇగా స్వియాటెక్ కోర్టులో యూఎస్ ఓపెన్ సన్నాహక టోర్నీలో జోరు చూపిస్తోంది. ఈమధ్యే వింబుల్డన్ విజేతగా నిలిచిన ఆమె సిన్సినాటి ఓపెన్ టోర్నమెంట్ ఫైనల్లో అడుగుపెట్టింది. ఉత్కంఠగ సాగిన సెమీఫైనల్లో ఎలీనా రిబాకినాను చిత్తుగా ఓడించింది. రెండో సెమీస్‌లో ఏడోసీడ్ జాస్మినె పౌలొని అతికష్టమ్మీద గెలిచింది. తద్వారా రెండోసారి డబ్ల్యూటీఏ 1000 ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీఫైనల్లో రిబాకినా హోరాహోరీగా తలపడ్డారు. తొలిసెట్‌ను 7-5తో గెలుచుకున్న స్వియాటెక్ రెండో సెట్‌లో మరింత దూకుడు కనబరిచింది. రెండో ఫైనలిస్ట్ జాస్మినే పౌలోని (ఇటలీ) మాత్రం చెమటోడ్చాల్సి వచ్చింది. అన్‌సీడెడ్ వెరోనికా కుదెర్మొటోవా ధాటికి రెండో సెట్ కోల్పోయినా.. ఆ తర్వాత పుంజుకొని మూడో సెట్ కైవసం చేసుకుంది. పౌలోని %-% స్వియాటెక్ మ్యాచ్ విషయానికొస్తే.. మెరుగైన రికార్డు ఉంది. ఇప్పటివరకూ ఇరువురు ఐదుసార్లు తలపడగా అన్నింటా విజయం సాధించింది. ఆగస్టు 24నుంచి యూఎస్ ఓపెన్ ప్రారంభం అవుతుంది.

## రెండో రోజు తగ్గిన బంగారం, వెండి ధరలు ఎంతకు చేరాయంటే



దేశంలో గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. అయినప్పటికీ 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర లక్ష రూపాయలకుపైగా ఉంది. ఈ క్రమంలో ఆగస్ట్ 18, 2025న ఉదయం 6.30 గంటల నాటికి గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,01,170కి చేరగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 92,740 స్థాయిలో ఉంది. నిన్నటి ధరలతో పోలిస్తే బంగారం ధరలు స్వల్పంగా రూ. 10 తగ్గాయి. అదే సమయంలో వెండి ధర కిలోకు రూ.100 తగ్గి, రూ. 1,16,100 వద్ద ఉంది. అయితే, ఇతర ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయనేది ఇక్కడ తెలుసుకుందాం. ఇతర నగరాల్లో బంగారం, వెండి ధరలుమరోవైపు హైదరాబాద్, విజయవాడ, చెన్నైలలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,170గా ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 92,740గా ఉంది. వెండి ధర కిలోగ్రాముకు రూ. 1,26,100గా నమోదైంది. ఇది ఢిల్లీలో (రూ. 1,16,100) కంటే అధికం. ముంబై, బెంగళూరు, కోల్‌కతా, పాట్నాలలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,170, 22 క్యారెట్ల బంగారం రూ. 92,940గా ఉంది. వెండి ధర రూ. 1,16,900 వద్ద ఉంది. ఈ ధరల వ్యత్యాసాలకు స్థానిక పన్నులు, రవాణా ఖర్చులు, డిమాండ్ వంటి అంశాలు కారణమని నిపుణులు చెబుతున్నారు. ధరల తగ్గుదలకు కారణాలుబంగారం, వెండి ధరల తగ్గుదలకు అనేక అంతర్జాతీయ, దేశీయ కారణాలు ఉన్నాయి. ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ బలపడటం వల్ల బంగారం ధరలపై ఒత్తిడి పెరిగింది. డాలర్ బలంగా ఉన్నప్పుడు, బంగారం కొనుగోలు ఖర్చు ఎక్కువ అవుతుంది. దీనివల్ల డిమాండ్ తగ్గుతుంది. ఫలితంగా, బంగారం ధరలు తగ్గుముఖం పడతాయి. ఇటీవలి కాలంలో బంగారం ధరలు గణనీయంగా పెరిగాయి. దీనివల్ల పెట్టుబడిదారులు తమ లాభాలను కాపాడుకోవడానికి బంగారం అమ్మకాలవైపు మొగ్గు చూపారు. ఈ అమ్మకాల ఒత్తిడి ధరల తగ్గుదలకు దారితీసింది. ఇదే సమయంలో వెండి ధరలు కూడా క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి.

## ధోని వల్లే నా కెరీర్ ముగిసింది గెలిపించినా జట్టు నుంచి తీసేశారు



భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఇప్పుడు తన రికార్డుల వల్ల కాకుండా, మాజీ ఆటగాళ్ల ఆరోపణలతో వార్తల్లో నిలుస్తున్నారు. ధోనీ వల్లే తమ కెరీర్‌లు ముగిసిపోయాయని కొందరు ఆటగాళ్లు ఆరోపిస్తున్నారు. ఇటీవల, భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ 2008లో ధోనీ తనను జట్టు నుంచి తప్పించడంతో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అవ్వాలని అనుకున్నానని వెల్లడించారు. ఇప్పుడు మరో ఆటగాడు కూడా ధోనీపై ఇదే విధమైన ఆరోపణలు చేశారు. ఆ ఆటగాడు మరెవరో కాదు, మాజీ పేసర్ ఇర్ఫాన్ పఠాన్ మాజీ భారత పేసర్ ఇర్ఫాన్ పఠాన్ ఇటీవల, శ్రీలంకలో తాము ఒక మ్యాచ్ గెలిపించిన తర్వాత కూడా తనను జట్టు నుండి ఎలా తొలగించారో వెల్లడించారు. "నా బ్రదర్ యూసుఫ్ పఠాన్, నేను శ్రీలంకలో ఆ మ్యాచ్ గెలిపించాం. ఆ మ్యాచ్‌లో చివరి 27-28 బంతుల్లో 60 పరుగులు కావాల్సి ఉండగా, మేము గెలిచాం. ఏ ఇతర ఆటగాడు ఇలా చేసి ఉన్నా, అతను ఏడాది పాటు జట్టుకు దూరం అయ్యేవాడు కాదు" అని ఇర్ఫాన్ అన్నారు.

## ట్రైన్ టికెట్ క్యాన్సిల్ చేస్తే ఎంత డబ్బు వాపస్ వస్తుందో తెలుసా




పండుగలు, వివాహాల సీజన్ వచ్చిందంటే చాలు. రైళ్లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడిపోతుంటాయి. రైళ్ల టికెట్లకు డిమాండ్ విపరీతంగా పెరిగిపోతుంది. అందుకే చాలామంది ముందుగానే ప్రయాణానికి టికెట్ బుక్ చేసుకుంటారు. అయితే అనుకోని పరిస్థితుల్లో ప్రయాణాన్ని రద్దు చేసుకోవాల్సిన అవసరం తలెత్తుతుంది. అలాంటి సందర్భాల్లో టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలు ఎంత ఉంటాయో ముందే తెలుసుకోవడం అవసరం. ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ నిబంధనల ప్రకారం, టికెట్ రద్దు చేసే సమయం, తరగతిని బట్టి ఛార్జీలు మారుతూ ఉంటాయి. ప్రత్యేకంగా తరగతులపై జీఎస్టీ అదనంగా వసూలు చేస్తారు.

# అలుపెరగని రవితేజం



అగ్రహీరో రవితేజ తాజా సినిమా 'మాస్ జాతర' త్వరలో విడుదల కానుంది. ప్రస్తుతం ఆయన కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌ను చేస్తున్నారు. ఈ ఏడాది చివరికల్లా ఆ సినిమా షూటింగ్ పూర్తవుతుందని సమాచారం. ఇదిలావుంటే.. వచ్చే ఏడాది రెండు సినిమాలను రవితేజ లైన్లో పెట్టినట్టు తెలుస్తున్నది. అందులో ఒక చిత్రానికి శివ నిర్వాణ దర్శకుడు. నిన్ను కోరి, మజిలీ చిత్రాలతో శివ నిర్వాణ మంచి దర్శకునిగా గుర్తింపు తెచ్చుకున్నారు. విజయ్ దేవరకొండ 'ఖుషీ' తర్వాత ఆయన నుంచి సినిమా రాలేదు. ప్రస్తుతం ఆయన రవితేజ కోసం ఓ యాక్షన్ థ్రిల్లర్ కథను సిద్ధం చేశారట. ఈ కథ రవితేజకు కూడా బాగా నచ్చిందట. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్టు సమాచారం. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. దీనితోపాటు 'కలర్‌ఫొటో' దర్శకుడు సందీప్‌రాజ్ కథను కూడా రవితేజ ఓకే చేశారట. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించే ఈ సినిమా వచ్చే ఏడాది మధ్యలో సెట్స్‌కు వెళుతుందని తెలిసింది. మొత్తంగా జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసపెట్టి సినిమాలు చేస్తూ దూసుకెళ్తున్నారు మాస్ మహారాజ్ రవితేజ

## 'మజ్ను' బ్రేక్ ఇచ్చింది 'గీతాంజలి' అలా సెట్ అయింది



జగపతి బాబు వ్యాఖ్యాతగా 'జయమ్ము నిశ్చయమ్మురా' షో చేస్తున్నారు. మొదటి ఎపిసోడ్‌కి నాగార్జున అతిథిగా హాజరయ్యారు. కెరీర్ బిగినింగ్ జ్ఞాపకాలను సరదా షేర్ చేశారు. నాగార్జున, జగపతి బాబు తమ మధ్య అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తాను నటుడిగా మారేందుకు నాగార్జున ప్రోత్సాహం కారణమని జగపతిబాబు చెప్పారు. ఈ ఎపిసోడ్ 'జీ 5' ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అలాగే గీతాంజలి సినిమా ఎలా సెట్ అయిందనేది చెప్పుకొచ్చారు. ఆయన మాట్లాడుతూ 'నేను నటించిన మొదటి సినిమాను 'నాగేశ్వరావుగారి అబ్బాయి' అని ప్రేక్షకులు చూశారు. కొందరు మెచ్చుకున్నారు. మరికొందరు విమర్శించారు. ఇంకొందరికి నేను నచ్చలేదు. తర్వాత సినిమాలు చేయమంటున్నారు కదా అని ఓ అరడజను సినిమాలు చేశా. అలా వచ్చిన సినిమాల్లో 'మజ్ను' బ్రేక్ ఇచ్చింది. 'నాగార్జునలో నటుడు ఉన్నాడు' అని ప్రేక్షకులకు నమ్మకం కలిగించిన చిత్రమది. కమర్షియల్ చిత్రాల్లో 'ఆఖరి పోరాటం' సక్సెస్ అయింది. రాఘవేంద్రరావు, హీరోయిన్ శ్రీదేవి వల్లే అది కుదిరింది. ఆ సినిమాలో నేనొక బొమ్మలా ఉన్నానంతే. నాకు నచ్చిందే చేయాలని ఫిక్స్ అయిపోయా. మణిరత్నం దర్శకత్వం వహించిన 'మౌనరాగం' బాగా నచ్చింది. ఆయన తెరకెక్కించే సున్నితమైన కథలకు సరిపోతానని నాకు అనిపించింది. ఆయన వాకింగ్‌కు వెళ్లే పార్క్ వివరాలు తెలుసుకుని, నెలపాటు ఆయన వెంటపడ్డా. పది నిమిషాలు కలిసి నడిచిన తర్వాత ఆయన టెన్నిస్ ఆడేందుకు వెళ్లిపోయేవారు. చివరకు ఏదోలా ఒప్పించా. అలా గీతాంజలి సినిమా కుదిరింది. ఆయన తమిళంలో ఆ సినిమా తీయాలనుకున్నారు. తెలుగులో తీసి, మార్కెట్ పెంచుకోండని ఆయనకు చెప్పా. మేం అనుకున్నట్లుగానే ఆ సినిమా హిట్ అయింది. ఆయనకు టాలీవుడ్‌లో క్రేజ్ దక్కింది' అని నాగార్జున చెప్పారు.

## కేక పెట్టించిన కృతి పాప బేబమ్మ అందాలతో అదరగొట్టిందిగా




కృతి శెట్టి తెలుగు, తమిళ సినిమాల్లో పని చేస్తూ బిజీగా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్. చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించిందిఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. కృతిశెట్టికి 2021లో వచ్చిన తెలుగు చిత్రం ఉప్పెనతో గుర్తింపు లభించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి విజయం సాధించింది. బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కిన ఉప్పెన సినిమా భారీ విజయాన్ని అందుకుంది. అలాగే ఈ సినిమాలో కృతిశెట్టి నటనకు ప్రశంసలు అందాయి. ఆ తర్వాత ఆమె శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు వంటి చిత్రాల్లో నటించి వరుస విజయాలతో హ్యాట్రిక్ సాధించింది. అయితే, ఆ తర్వాత ది వారియర్, మాచర్ల నియోజకవర్గం, కస్టడీ, మనమే వంటి కొన్ని చిత్రాలు కమర్షియల్ గా నిరాశపరిచాయి. దీంతో తెలుగులో కృతిశెట్టికి అవకాశాలు తగ్గాయి ప్రస్తుతం ఈ చిన్నది తమిళ సినిమాలపై దృష్టి సారించింది. మూడు తమిళ ప్రాజెక్టుల్లో నటిస్తోంది. ప్రస్తుతం ఈ చిన్నది ప్రదీప్ రంగనాథ్ సరసన ఓ సినిమాలో నటిస్తుంది. లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే టైటిల్ తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాకు విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నారు.ఇక కృతిశెట్టి సినిమాల స్పీడ్ తగ్గించేసింది. కెరీర్ బిగినింగ్ లో వరుస సినిమా ఆఫర్స్ అందుకున్న ఈ చిన్నది. ఆతర్వాత ఆఫర్స్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఎదురైంది. ఉప్పెన సినిమా, బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్ సినిమా తర్వాత చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అయ్యాయి. ప్రస్తుతం సినిమాలతో కంటే సోషల్ మీడియాతో బిజీగా మారిపోయింది ఈ చిన్నది.

# రెండేళ్లలో మెగా హీరోలు 8 ఫ్లాపులు ఇచ్చారా బన్నీ ఒక్కడే నిలబడ్డాడు



టాలీవుడ్‌లో మెగా ఫ్యామిలీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మెగా ఫ్యామిలీ నుంచి చిరంజీవి, పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్, వైష్ణవ్ తేజ్, అల్లు శిరీష్ లాంటి ఎనిమిది మంది హీరోలు ఉన్నారు. వీరి సినిమాలు ప్రతీ ఏడాది ప్రేక్షకుల ముందు వస్తుంటాయి. కానీ, ఇటీవల కాలంలో వీరి సినిమాలు బాక్సాఫీస్ దగ్గర సత్తా చూపలేకపోతున్నాయి. గత రెండు సంవత్సరాల్లో ఈ కుటుంబానికి చెందిన ఎనిమిది సినిమాలు డిజాస్టర్లుగా నిలిచి, దాదాపు రూ.400 కోట్లకు పైగా నష్టాలను తీసుకొచ్చినట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. అల్లు అర్జున్ మాత్రం పుష్ప 2తో ఇండస్ట్రీ రేంజ్ హిట్‌ను అందుకున్నారు. మిగిలిన మెగా హీరోలతో పోలిస్తే ఆయన సినిమా కమర్షియల్‌గా కూడా భారీ విజయాన్ని సాధించింది. 2023లో చిరంజీవి హీరోగా వచ్చిన భోళా శంకర్ సినిమా ఘోర పరాజయాన్ని చవిచూసింది. మెహర్ రమేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం తక్కువ బజ్‌తో వచ్చినా, ఆఖరికి రూ.55 కోట్ల వరకు నష్టం మిగిల్చినట్టు సమాచారం. ఇక పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద అతిపెద్ద డిజాస్టర్‌గా నిలిచి రూ.85 కోట్ల నష్టం మిగిల్చింది. అలాగే, సాయి ధరమ్ తేజ్‌తో కలిసి నటించిన బ్రో చిత్రం కూడా డిజప్పాయింట్ చేసి రూ.40 కోట్ల నష్టాన్ని తీసుకొచ్చింది. పవన్ నుండి రాబోయే ఓజీపై మెగా అభిమానుల ఆశలు పెట్టున్నారు. ఇక శంకర్ దర్శకత్వంలో తెరకెక్కి భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చిన గేమ్ ఛేంజర్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఈ చిత్రం సంక్రాంతికి విడుదలై భారీ హైప్ మధ్య రిలీజ్ అయినా, చివరకు దాదాపు రూ.100 కోట్ల నష్టాన్ని మిగిల్చింది. వరుణ్ తేజ్ నటించిన గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్, మట్కా..ఈ మూడు సినిమాలూ వరుసగా ఫెయిలయ్యాయి. ఈ మూడు చిత్రాలు కలిపి దాదాపు రూ.80 కోట్ల నష్టాన్ని తెచ్చినట్టు ట్రేడ్ వర్గాల అంచనా. ఉప్పెనతో మంచి హిట్ అందుకున్న వైష్ణవ్ తేజ్, ఆ తర్వాత వచ్చిన సినిమాలతో అదెంతా నిలబెట్టుకోలేకపోయాడు. ఆదికేశవ చిత్రం పెద్దగా ఆడకపోవడంతో దాదాపు రూ.27 కోట్ల నష్టం మిగిలిందని సమాచారం. ఇలా గత రెండు సంవత్సరాల్లో మెగా ఫ్యామిలీ నుండి వచ్చిన ఎనిమిది సినిమాలు డిజాస్టర్‌గా నిలిచి, కలిపి రూ.400 కోట్ల వరకు నష్టాలు తీసుకొచ్చాయని అంటున్నారు. ప్రస్తుతం మెగా అభిమానులంతా మరికొద్ది రోజులలో విడుదల కానున్న ఓజీ, విశ్వంభర, లాంటిసినిమాలపైచాలాహోప్స్ పెట్టుకున్నారు.

# అర్జున్ చక్రవర్తి విన్యాసాలు




విజయ రామరాజు టైటిల్‌రోల్ చేసిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకుడు. శ్రీని గుబ్బల నిర్మాత. విడుదలకు ముందే 46 అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఆదివారం 'అర్జున్ చక్రవర్తి' యాంథమ్‌ని మేకర్స్ విడుదల చేశారు. విక్రాంత్ రుద్రా రాసిన ఈ పాటను విఘ్నేష్ భాస్కరన్ స్వరపరిచారు. దీపక్ బ్లూ, బృథ్వీవ్ సత్యకుమార్, విఘ్నేష్ పాయ్ కలిసి ఆలపించారు. విజయరామరాజు ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అవుతున్న విజువల్స్, వండర్‌ఫుల్ లొకేషన్స్ ఈ పాటలో చూడొచ్చు. హర్షరోషన్, అజయ్, అజయ్‌ఘోష్, దయానంద్‌రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జగదీష్ చీకాటి.

# రాజాసాబ్ కోసం నిధి ప్రార్థన



సినీప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో ప్రభాస్ 'ది రాజాసాబ్' ముందు వరుసలో ఉంటుంది. మారుతి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా అద్భుతం త్వరలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్న విషయం తెలిసిందే. నిధి అగర్వాల్ పుట్టిన రోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సినిమాలోని ఆమె పాత్రకు చెందిన స్పెషల్ పోస్టర్‌ని మేకర్స్ ఆదివారం విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో దేవుడ్ని ప్రార్థిస్తున్న నిధి అగర్వాల్‌ని చూడొచ్చు. కొద్ది రోజులక్రితం విడుదల చేసిన 'ది రాజాసాబ్' టీజర్‌లోనూ నిధి అగర్వాల్ సందడి చేశారు. ఈ సినిమాలో నిధి అగర్వాల్ అందంతోపాటు అభినయంతో కూడా ఆకట్టుకుంటుందని మేకర్స్ చెబుతున్నారు. సంజయ్‌దత్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కార్తీక్ పళని, సంగీతం: తమన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: టీజీ కృతిప్రసాద్, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల.

## బిగ్ బాస్ అగ్ని పరీక్ష ప్రోమోతో మరింత పెరిగిన అంచనాలు.




పాశ్చాత్య దేశాల్లో బిగ్ బ్రదర్‌గా ప్రారంభమైన రియాలిటీ షో, భారత్‌లో బిగ్ బాస్‌గా మారి దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అనేక భాషల్లో ఈ షోకి దాదాపు పర్మినెంట్ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. తెలుగు వర్షన్‌కు కూడా అదే స్థాయిలో ఆదరణ లభించడంతో, సెప్టెంబర్ 5 నుంచి బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 మొదలవుతోంది. హోస్ట్‌గా నాగార్జున మరోసారి మాస్ ఎంట్రీ ఇవ్వనున్నారు. అయితే ఇప్పటి వరకూ సెలబ్రిటీలే హౌస్‌లోకి అడుగుపెట్టేవారు. కానీ గత కొన్ని సీజన్లుగా సామాన్యులకు కూడా అవకాశం ఇస్తూ, టీఆర్పీ రేటింగ్స్‌ను పెంచేందుకు నిర్వహకులు కొత్త స్ట్రాటజీకి తెర తీశారు. ఈసారి ఏకంగా ఐదుగురు సామాన్యులు హౌస్‌లోకి వెళ్లేందుకు ఎంపిక కానుండటంతో ప్రేక్షకుల ఆసక్తి మరింత పెరిగింది. ఈ క్రమంలో బిగ్ బాస్ అగ్నిపరీక్ష పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నారు. ఆగస్టు 22 నుంచి ప్రసారం కానున్న ఈ ప్రీ-షోలో 40 మంది సామాన్యులు పాల్గొనబోతున్నారు. ఇప్పటికే 100లకు పైగా అప్లికేషన్లు వచ్చాయి. వాటిలో నేరుగా, ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు, వీడియో కాల్స్ ఆధారంగా 40 మందిని ఎంపిక చేశారు. ఈ అగ్నిపరీక్షలో టాస్కుల ద్వారా వారు తమ టాలెంట్‌ను ప్రూవ్ చేయాల్సి ఉంటుంది. చివరికి 15 మందిని షార్ట్‌లిస్ట్ చేసి, ఆపై మరోసారి స్క్రీనింగ్ చేసి చివరికి 5 మందిని హౌస్‌లోకి పంపించనున్నారు. ఈ కార్యక్రమానికి జడ్జెస్‌గా బిగ్ బాస్ మాజీ కంటెస్టెంట్లు బిందు మాధవి, నవదీప్ , అభిజిత్ వ్యవహరిస్తుండగా, యాంకర్‌గా శ్రీముఖి కనిపించనున్నారు.

Printed, Published & Owned by DR.JBL , Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) RNI NO. APTEL/2006/18964, : .